Regd. No M. 1118

విడిపత్రిక వెల ఒకఅణా

శ్రీ మద్భగవద్గీత
(శంకర ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంతులు
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-3-0.
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } సంపుటం 37, సంచిక నెం. 40 వికృతి సం॥ వైశాఖ బ॥ నవమి బుధవారం 10-5-1950 { Founder: K. Nageswara Rao

భూమి అమరకంవిధాన సంస్కరణకు సన్నాహం

"ప్రచ్ఛన్నయుద్ధాన్ని ఈ ఏడాది లోగా అంతం చేయాలి"

అంతర్జాతీయ ఆరోగ్యసభలో సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీ ఉద్బోధ

1950 అతి ప్రధాన సంవత్సరమని హెచ్చరిక

జనీవా, మే 8: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ, మాస్కో ప్రయాణానికి మధ్యేమార్గంగా, జనీవాలో ఆగి, ఈవేళ యిక్కడ జరుగుతున్న అంతర్జాతీయ ఆరోగ్యమహాసభలో ప్రసంగిస్తూ, "ప్రపంచవ్యాపితంగా ఈనాడు రెండు ప్రధాన కార్యక్రమాలు జరగాలి; ఈ సంవత్సరాంతంలోగా ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతంచేయటానికి తీవ్రమైన కృషి జరగాలి. రెండవది: ఆసియా, ఆఫ్రికా మొదలైన వెనకబడిన దేశాల్లో ప్రజల జీవన పరిస్థితులు బాగుపడటానికి వాస్తవమైన కృషి జరగాలి. ఒక అయిదు సంవత్సరాల అవధిలో తగిన అభివృద్ధిని తేగల కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలి," అన్నారు.

"వీరు ఈ విధముగా ఉద్బోధించారు. ఇరవై సంవత్సరాల పరిమితిలో, ఇప్పుడు ప్రజలకున్న జీవనప్రమాణం రెండింతలుగా పెరిగేటట్టు చూడాలి.

'1950 లో అంతర్జాతీయంగా యేదో ఒక తుదినిర్ణయం జరిగితీరాలి. ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతంచెయ్యటానికి జరుగుతున్న నూతన ప్రయత్నాలలో ప్రపంచములోవున్న శాంతికాముకులంతా పాల్గొని తీవ్రంగా కృషి చెయ్యవలసిన తరుణం వచ్చింది. ప్రస్తుతమున్న వాతావరణం ఆశాజనకంగా లేదన్నమాట వాస్తవమే. కాని ప్రస్తుతమున్న ప్రతిష్టంభనను అతిక్రమించటానికి సరియైన మార్గాన్ని అన్వేషించటంలో యెట్టి జాప్యమూ జరగటానికి వీల్లేదు. ఇందుకు బహు ఓర్పుతో అన్వేషణ జరుగవలసి వుంటుంది, కాలవ్యవధికూడా కావలసి వుంటుంది. ఐక్యరాజ్యసమితి శాంతికాముక విధానానికి అనుగుణంగా వివిధదేశాల మధ్యనూవున్న రవరవలు తొలగించటానికి తీవ్రమైనమార్గాన్వేషణ జరుగవలసి వుంటుంది. మనకున్న స్వల్పావధిలో, ఈ మహాకార్యాన్ని సాధించాలంటే ఒకే ఒకమార్గం వుంది. అంతర్జాతీయ వ్యవస్థకువున్న పలుకుబడినీ, సాధికారాలనూ, ఐక్యరాజ్య సమితి ప్రత్యేకశాఖలు సాధించుకున్న అనుభవాన్నీ పూర్తిగా వినియోగించుకోవాలి.

ఐక్యరాజ్యసమితి ద్వారానూ దాని అనుబంధశాఖల ద్వారానూ, సహాయసహకారాలను పొంది, ప్రభుత్వాలన్నీ వచ్చే 20 సంవత్సరాలలోనూ, శాశ్వత శాంతికి ప్రాతిపదికగా బలమైన ఆర్థిక-సాంఘిక స్థయిర్యాన్ని చేకూర్చుకోవాలి. పరస్పరము విద్వేషాలు పెంచుకుని, యిందు క్రింద అత్యంతమైన దుర్వ్యయాన్ని పెంచుకుపోతే, ప్రభుత్వాలు ఈ మార్గాన్ని అనుసరించటం ఉచితం. ఇదే యుక్తమూ నిర్మాణయుతమూ అయిన కార్యక్రమం.

'ఈ సంవత్సరంలో, శాంతి స్థాపనకు ఐక్యరాజ్యసమితి ద్వారా ఒక నూతన కార్యక్రమం ప్రారంభం కావాలి.

'ప్రస్తుతం ప్రపంచం సర్వత్రా, సర్వం ఒక రూపమైన భావసంఘర్షణలూ బలాబల సంఘర్షణలూ జరుగుతూ వున్నయ్. ఈ పద్ధతి రద్దయి, నూతనమైన సృజనాత్మక నిర్మాణము పైకి ముఖ్యం కావాలి.

'అంతర్జాతీయ ఆరోగ్యమహాసభ లక్షలాది ప్రజాబాహుళ్యానికి ఉత్తమమైన ఆరోగ్యాన్ని కలుగజేసే కృతార్థతను పొందాలి.

'కాని మీరు యిక్కడవున్నా, మీమీ యిళ్లకడవున్నా ఈ ప్రచ్ఛన్న యుద్ధ

(3- వేజీ చూడుడు)

ఢిల్లీకి శ్రీ ప్రకాశ్ ప్రయాణ సన్నాహం

అసామ్ ప్రజల వీడ్కోలు విందులు

షిలాంగ్, మే 8: కేంద్రప్రభుత్వములో మంత్రిత్వము స్వీకరించుటకు అసామ్ గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు ఈ నెల మూడవ వారములో ఢిల్లీకి బయలుదేరునని తెలియుచున్నది. ఆయన గౌరవార్థమై వీడ్కోలు సభలనేకము యేర్పాటు చేయబడుచున్నవి. శ్రీ ప్రకాశ్ గారిని అసామ్ గవర్నరుగా నుంచవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పు విజ్ఞప్తిని అసామ్ మంత్రి వర్గమువారు ప్రధాని పండిత నెహ్రూకు పంపిరని తెలియుచున్నది.

సమగ్ర విచారణకు ప్రత్యేక సంఘ నియామకం

చెన్నరాజ్య ప్రభుత్వ నిర్ణయం: అధికార ప్రకటన

మదరాసు, మే 9: మదరాసు రాష్ట్రంలో జమీందారీలు రద్దయి, ఒకే రయిత్వారీ భూమిశిస్తు విధానం చెల్లుతున్నదికనుక, కాంగ్రెసు ఎన్నికలప్రణాళికలో సూచించినప్రకారం సర్కారుకి రయితుకి మధ్య ఎవ్వరూ లేకుండా చేయుటకు, ఉన్నవారికి పరిహారంయిచ్చి పంపివేయుటకు తగువిధానం సూచించుటకును, భూమి విధాన సంస్కరణల విషయమయి విచారణచేసి, సమగ్రమగు నివేదిక సెప్టెంబరులోగా దాఖలుచేయుటకు ఒకసంఘమును ప్రభుత్వం వారు నియమించిరి. నివేదిక సెప్టెంబరులోగా పూర్తికావాలి.

దీనికి అధ్యక్షులు ఎం. వి. సుబ్రహ్మణ్యంగారు ఐ. సి. ఎస్. కార్యదర్శి ఎస్. ఆర్. కైవార్ గారు ఐ. సి. ఎస్.

సభ్యులు- బి. రామచంద్రారెడ్డి ఎన్. రంగారెడ్డి ఎం. ఎల్. సి. అల్లూరి సత్యనారాయణరాజు ఎం. ఎల్. ఎ, ఎస్. దేశికను ఎం. ఎల్. సి. సి. సుబ్రహ్మణ్యం ఎం. సి. వి. ఐ. మునుస్వామిపిళ్లై, జి. శంకరను నాయరు బి. ఎ. బి. ఎల్. అధ్యక్షుడు కార్యదర్శులు అపుడే చురుకుగ పని నేయుచున్నారు. ఈ కమిటీవారికి విచారణీయాంశములుగ 12 అంశములు సూచింపబడినవి.

ఇండోచైనాకు 150 లక్షల డాలర్ల సైనిక సహాయం

వాషింగ్టన్, మే 8: తొలిదఫాగా ఇండోచైనాకు ప్రస్తుతం 150 లక్షల డాలర్ల కిమ్మతుగల సైనిక సామాగ్రిని పంపించేయుటకు అమెరికా నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వెల్లడిస్తూ వచ్చే 24 గంటలలోగా అమెరికా ప్రభుత్వం ప్రకటన చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ ప్రకటన పారిస్ నుంచి వెలువడుతుంది. ఇక్కడే అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్, ఇండోచైనాకు అమెరికా సహాయ కార్యక్రమం గురించి ఫ్రెంచి విదేశాంగ మంత్రితో చర్చిస్తున్నాడు.

దూర్తప్రాచ్యంలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధిస్తున్న ఆసియా రాజ్యాలకు తోడ్పడే నిమిత్తం 750 లక్షల డాలర్ల నిధిని వినియోగించుటకు ట్రూమన్ అధ్యక్షునికి అమెరికా కాంగ్రెస్ అనుమతించింది. ఈ నిధి నుండి యిప్పుడు ఇండోచైనాకు 150 లక్షల డాలర్ల సహాయం యివ్వడం జరుగుతుంది.

ఇండోచైనాలోనూ, ఆగ్నేయ ఆసియాలోనూ కమ్యూనిస్టు వ్యాప్తిని నిరోధించే దేశాలకు సహాయపడే నిమిత్తం 10 కోట్ల డాలర్లను వినియోగపరచుటకు ట్రూమన్ అధ్యక్షునికి అమెరికా, విదేశీ సహాయ కార్యక్రమం బిల్లు ఆమోదం పూర్తి అవగానే, అధికారమిస్తుంది. పూర్వం చైనా సహాయానికి కేటాయించబడిన మొత్తంలో ఖర్చయినది పోగా మిగిలిన మొత్తమే యీ 10 కోట్ల డాలర్లు.

చెన్నరాజ్య ఆర్థికస్థితి

వివిధ పన్నుల ఆదాయం సమీక్ష

ఆర్థికమంత్రి వివరణ

మద్రాసు, మే 9: "1939లో ప్రారంభమైన విక్రయముల పన్నువలన 1949-50లో రు 1807 లక్షలు ఆదాయమువచ్చినది. మద్యనిషేధం అమలు ఫలితముగ ఏర్పడిన లోటును భర్తీచేయు నిమిత్తం 1939 లో శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారు అయిదు కొత్త పన్నులను ప్రారంభించిరి. పదిసంవత్సరముల తరువాత అవి ఫలితములోకి వస్తున్నవని" ఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు నేడు విలేఖరులకు తెలిపిరి. ఈ సందర్భమున ఈ పన్నులను జాగ్రత్తగ నిర్వహించుచున్న ఉద్యోగులను ఆర్థిక మంత్రి ప్రశంసించిరి.

వివిధపన్నులక్రింద వచ్చిన వరుమానములను తెల్పుచు 1937 లో ఎక్సైజు రెవిన్యూ రు 403 లక్షలనీ 1939-40 లో విక్రయపు పన్నువల్ల రు 79 లక్షలు రాగా దళాబ్దము తరువాత 1949-50 లో ఈ పద్దు క్రింద రు 1807 లక్షలు వచ్చినదనిరి. 1945-46 లో ఎక్సైజు రెవిన్యూ కరిష్ట ప్రమాణము అంటే రు 1679 ల. వచ్చినది. 1949/50 లో విక్రయముల పన్ను కరిష్ట ప్రమాణము అంటినది.

వివరము లేమన: 1946/47 లో విక్రయపన్ను క్రింద 695 లక్షలు, వినోదముల పన్ను క్రింద 54 లక్షలు, పెట్రోలు పన్ను క్రింద 34 లక్షలు.

1947/48 లో విక్రయముల పన్నువలన 831, వినోదముల పన్నువలన 75, పెట్రోలు పన్నువలన 52 లక్షలు.

1948/49 లో విక్రయముల పన్నువల్ల 1303 లక్షలు, వినోదముల పన్నువల్ల 103 లక్షలు, పెట్రోలు పన్నువల్ల 60 లక్షలు.

1949-50 లో విక్రయముల పన్నువల్ల 1528 లక్షలు వినోదముల పన్ను క్రింద 113 లక్షలు పెట్రోలు పన్ను వలన 70 లక్షల ఆదాయమువచ్చెను.

1948 లో ఇండియా ప్రభుత్వము పొగాకుపన్నును తీసుకొని దానికిబదులుగ ఏడాదికి రు 22 లక్షలు ఇచ్చుచుండిరి. 1949-50 కి రు 56 లక్షలు పరిహారముక్రింద ఇచ్చుటకు అంగీకరించినది ఆర్థిక మంత్రి తెలిపిరి.

మోటారుబస్సు పన్ను, విద్యుత్ స్కీములక్రింద ఆదాయముగూడ గత 4 సం॥ నుండి క్రమేణ వృద్ధి అవుతున్నట్లు ఈ అంకెలవల్ల తెలియగలదు.

1946-47 లో 131, 125; 1947-48 లో 155, 183; 1948-49 లో 197,270; 1949-50 లో 301, 316 లక్షలు మోటారుబస్సు పన్నువలన, విద్యుత్ స్కీముల వలన ఆదాయమువచ్చినదని శ్రీ గోపాల రెడ్డిగారు తెలిపిరి.

"ఇండోచైనాయుద్ధంలో ఫ్రాన్సుకు అమెరికా సహాయం తప్పనిసరి-"

తన ప్రభుత్వవిధానాన్ని వివరిస్తూ డీన్ ఎచిసన్ ప్రకటన

వీట్నాం పరిస్థితిపై ఫ్రెంచి అమెరికన్ విదేశాంగమంత్రుల చర్చ

పారిస్, మే 8: ఇండోచైనా పరిస్థితిపై అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమన్ యివాళ రోజంతా చర్చించారు. ఉభయుల చర్చానంతరం అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ఒక ప్రకటన చేస్తూ, ఇండోచైనా పోరాటంలో ఫ్రెంచివారికి, ఆర్థికంగా సైనికంగా సహాయపడక తప్పదని అమెరికా భావిస్తున్నట్లు వెల్లడించాడు. "శాంతిభద్రతల పునరుద్ధరణమీద, వాస్తవికమైన జాతీయాభ్యుదయంమీద ఇండోచైనా సమస్యా పరిష్కారం ఆధారపడివున్నదని అమెరికా గుర్తించింది."

ఈరెండు ప్రధాన లక్ష్యాల సిద్ధికే అమెరికా సహాయపడాలి. అలా సహాయపడినట్లయితే, యీరెండు లక్ష్యాలు సిద్ధించగలవని అమెరికా భావిస్తున్నది.

ఇండోచైనాలో ఫ్రెంచివారి పోరాటం గురించి, ఆగ్నేయ ఆసియాలో పాశ్చాత్య రాజ్యాలపుస్కులు ప్రయోజనాలు వీటినిగురించి, విదేశాంగమంత్రులిద్దరూ కూలంకషంగా యీ ఉదయం సమావేశంలో చర్చించారు. సోవియటు సామ్రాజ్యాధిపత్యంలో పడిన దేశాలలో జాతీయస్వాతంత్ర్యానికి గాని, ప్రజాస్వామ్యాభివృద్ధికిగాని తావు లేదని అమెరికా నిశ్చయంగా తెలుసుకొన్నది. ఇండోచైనా ప్రస్తుత పరిస్థితి మాత్రే, ఇండోచైనాలోని స్వతంత్ర రాజ్యాలకు, ఫ్రాన్సుకు ఆర్థికంగా, సైనికంగా సహాయపడితిరగ అక్కడి సుస్థిరత్వాన్ని పెంపొందించు, తద్వారా ఇండోచైనా స్వతంత్ర రాజ్యాలు, శాంతికాముకంగా ప్రజాస్వామ్యసూత్రానుబద్ధంగా అభివృద్ధి అగుటకు దోహదమగుసంగతి, అమెరికాకు అనుకూలమని అమెరికా భావిస్తున్నది. విదేశాంగమంత్రులిద్దరూ, రెండు పర్యాయం సమావేశమైన పుకు జర్మనీ భవిష్యత్తు సహాయాపన్న యూరప్ సమస్యలను, చర్చించినట్లు తెలుస్తున్నది.

ఇండోచైనాలో కమ్యూనిస్టులపై పోరాటం నిర్వహించుటకు 500,000,000 డాలర్ల సహాయాన్ని యివ్వవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వం అమెరికాను అడుగవచ్చునని పారిస్‌లోని రాజకీయజ్ఞులు అనుకొంటున్నారు.

శాంతిసాధన కృషికై విశేషాధికారాలతో అట్లాంటిక్ సమితి నొక దానిని స్థాపించవలెనని యిటీవల ఫ్రెంచి ప్రధాన మంత్రి జార్జి బిడాచేసిన సూచన గూడా చర్చకు రావచ్చునని తెలుస్తున్నది.

"ఏవిధంగా చూచినా కాశ్మీర్ మాదే"

పాకిస్థాన్ ప్రధాని ప్రకటన

న్యూయార్కు, మే 9: భౌగోళికంగానూ, ఖగోళికంగానూ, కాశ్మీర్ పాకిస్థాన్‌కు దగ్గరలోవుంది. మీరు ఇంకో విధంగా దాన్ని చూసినా, అది పాకిస్థాన్‌లో భాగంగా వుండవలసిందేనని తేలుతుంది అని నేడు వాల్‌డార్ఫ్ ఆస్టోరియా హోటల్లో జరిగినవిందు అనంతరం విలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పాకిస్థాన్ ప్రధాని లియాఖతాలీ ఉద్ఘాటించారు.

ఈ విందుకు దాదాపు వెయ్యిమంది అతిథులు వచ్చారు. విందు అనంతరం విలేఖరులు అనేక ప్రశ్నలు వేసారు. వాటి సన్నంటికి ఆయన చక్కని సమాధానాలు చెప్పారు.

పాకిస్థాన్ ప్రధాని ఈ సమాధానాలను చెప్పడాన్ని గురించి మాట్లాడుతూ, న్యూయార్కు టౌన్‌హాల్ అధ్యక్షుడు జార్జి డెన్నీ ఒక విదేశ ప్రధాని ఈ ప్రశ్నలకు ఇట్లా ప్రత్యుత్తరం చెప్పడం మెచ్చుకోదగ్గ విషయమేనని అన్నారు.

విలేఖరులు వేసిన ప్రశ్నల్లో ఇంకో ముఖ్య ప్రశ్న వుంది. పాకిస్థాన్ మీద ఇండియా పెత్తనం వహించడం అంటే మీకు ఎక్కువ భయమా? రష్యా పెత్తనం అంటే ఎక్కువ భయమా అన్నదిఆ ప్రశ్న.

దీనికి ప్రత్యుత్తరం ఇస్తూ, ఒక మనిషి నీకు విషంపుచ్చుకు చావడం ఇష్టమా, నీటిలో మునిగిచావడం ఇష్టమా అని అడిగినట్లున్నది ఈ ప్రశ్న అని ఆయన అన్నారు.

ఇంకో ప్రశ్న ఆంగ్లో పాకిస్థాన్ సంబంధాలకు సంబంధించింది. ఈ సంబంధాలు బాగానే వున్నాయని లియాఖతాలీ చెప్పారు.

ఇవ్వాళ ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో జనరల్ విశ్వవిద్యాలయాన్ను కలుసుకున్నారు. ఆయన ఈ యనకు 'డాక్టర్ ఆఫ్ లాస్' పట్టాన్ని ప్రసాదించారు.

వైట్ హౌస్‌లో గూ జ్వల్టు సమాధిని గూడా ఆయన ఇవాళే దర్శిస్తారు.

'యుగోస్లావియా తనకష్టాలన్నిటినీ గడిచిగట్టెక్కినది'

పోలీసురాజ్యనిర్మాణం తన అభిమతం కాదని మార్షల్ టిటో స్పష్టీకరణ

లండన్, మే 8: "కోమిన్‌ఫారం తెచ్చిపెట్టిన కష్టాల్లోంచి ఎట్టకేలకు యుగోస్లావియా బయట పడగల్గింది," అని నేడు మార్షల్ టిటో డెయిలీ మెయిల్ విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

ఈ విలేఖరి పేరు ఫిల్లిప్ ఆడీ. ఆమెతో మాట్లాడుతూ తాను పశ్చిమ రాజ్యాలవల్ల పొందిన సహాయంవల్ల కోమిన్‌ఫారం దేశాల దిగ్బంధన విధానంనుంచి తప్పించుకోగల్గినానని ఆయన స్పష్టంచేసారు.

ఇప్పటివరకు దేశంలోవున్న అదుపు పద్ధతిని సడలించి దేశాన్ని మరింత ప్రజాస్వామ్య విహితంగా దిద్దదలచుకున్నట్లు గూడా ఆయన ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

ఆర్థికంగాను, రాజకీయంగాను, సాంస్కృతికంగాను కేంద్రీకృతమై వున్న అధికారాన్ని వికేంద్రీకృతం చేయుగల వ్యక్తులు దేశంలో సిద్ధంగా వున్నారా? అని ఆమె ఆయన్ను అడిగింది. ఆప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ మార్షల్ టిటో ప్రస్తుతం అట్టి సుశిక్షితులైన వ్యక్తులు లేరని, ముందుముందు వారిని తయారు చేయుదుమని చెప్పారు.

ఇటువంటి వికేంద్రీకరణంవల్ల ప్రాంతీయమైన కాపీలు పెరగగలవని అనుకోవడం పొరపాటని అంగుళ్ల జేశం వ్యక్తి ఏర్పడగలదని స్పష్టం చేశారు.

అయితే మీ దేశంలో అంతరంగిక శాఖకు, పోలీసులకు విపరీతాధికారాలు వున్నట్లు కన్పిస్తున్నవే? అని ఆమె ప్రశ్నించింది.

యుగోస్లావియాలో ప్రవర్తిల్లుతున్న పరిస్థితి ఇతర దేశాలవారికి అర్థంకావడం కష్టం, అని మార్షల్ టిటో ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. విప్లవం అనేది తేలికమాట కాదు. కొందరు దాన్ని హర్షిస్తారు. కొందరికి అదిరింపుగా వుంటుంది. ఒకసారి విప్లవం అంటూ ప్రారంభమైనదా దాన్ని కొనసాగా తీసుకుపోవాలి. దాన్ని మధ్యలో ఆపామా అంతర్యుద్ధం దేశాన్ని అలముకుంటుంది అని అంటూ యుగోస్లావియాలో పోలీసు రాజ్యాన్ని సృష్టించడం తన అభిమతంకాదని ఆయన స్పష్టంచేశారు.

ఏచిసన్ ఆగమనం: డెయిలీ ఎక్స్‌ప్రెస్ విమర్శ

లండన్, మే 8: అమెరికా ప్రభుత్వ కార్యదర్శి డీన్ ఎచిసన్ లేపు లండను రావడానికి ఒక కారణం ఉన్నదనీ, పడమటి యూరపురక్షణతో బ్రిటిషు రక్షణ పథకాలను, ఆయుధాలను, మనుష్యులను, పూర్తిగా ఏకీకృతం చెయ్యడమే దీని ఉద్దేశమనీ డెయిలీ ఎక్స్‌ప్రెస్ వ్రాస్తున్నది. సంపాదకీయంలో ఈ పత్రిక దీనిపై ఇలా వ్రాస్తున్నది. "ఆంగ్ల దేశానికి సమన్వయం లేక్కువ లాభం చేకూరితే చాలు మంచిది. కాని దీనివల్ల అలాంటిలాభం చేకూరుగదు. పశ్చిమయూరపుతో మనరక్షణ పథకాలను ఏకీకృతం చెయ్యడంవల్ల మన స్త్రీ పురుషులకు, శిశువులకు ఎక్కువ రక్షణ కలగవలదు. పైగా దీనివల్ల మనరక్షణ తిప్పలే అవుతుంది."

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్ సం॥ వైశాఖ బ॥ నవమి
1950 సం॥ మే 10 బుధవారం
బు॥ నవమి సా 5.1 వ తె 4.21 వర్జ్యం
ప 10.29 ల 12.12 వ.
బు॥ దశమి మే 11 గురువారం
సు॥ దశమి సా 6 30 పూ॥ భా 24.0 వర్జ్యం
ప 11.32 ల 1.17 వ

ఆంధ్రపత్రిక
వికృతి సం॥ వైశాఖ బ॥ నవమి
బుధవారం

రైల్వే ప్రమాదాలు

రైలుప్రయాణాల్లాగానే రైలు ప్రమాదాలు దాదాపు నిత్యసంఘటనలు అవుతున్నవి. గత ఆరు మాసాల్లోనూ 91 రైలు ప్రమాదాలు జరిగినట్లు సంతానంగారు ఈనెల 1వ తేదీన కలకత్తా పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. అంటే ఇంచుమించు రోజువిడిచిరోజు ఏదో ప్రాంతంలో రైలుప్రమాదం సంభవిస్తూనే ఉన్నది.

ఈవిధంగా ప్రమాదాలు నిత్యసంఘటనలు కావడానికి రాజకీయాలే కారణమని సంతానంగారూ, రైల్వేశాఖా మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రకటిస్తున్నారు. విధ్వంసక చర్యలు జరక్కుండా ప్రజలుకూడా తగు జాగ్రత్త వహించాలని గోపాలస్వామిఅయ్యంగార్ మొన్న తమ రేడియో ప్రసంగంలో ఉద్బోధించారు. విధ్వంసకచర్యలు దేశవ్యాప్తముగ జరుగుచున్నవి. గ్రామాలలో హత్యలు, గృహదహనాలు, దోపిళ్ళు నానాటికీ అధికమౌతున్నవి. ప్రజలకు తమ ఆస్తిపాస్తులను సంరక్షించుకొనుటే దుర్ఘటమౌతున్నది.

ఇళ్లు, వాకిళ్లు వదలి రైలుమార్గానికి కావలా కాయగల శక్తి, అవకాశం ప్రజలకు లేదు. ఈ విధ్వంసక చర్యలన్నిటికీ సంతానంగారు చెప్పినట్లు రాజకీయాలే కారణమైతే, వాటిని నివారించడానికి వేరుమార్గాలను అన్వేషించవలసి ఉంటుంది. రైల్వే అధికారుల సమావేశములు, పరిశీలన పరిశోధనలవల్ల రాజకీయేతర కారణాలను తొలగించవచ్చు. కాని ఇటీవలజరిగిన ప్రమాదాలన్నిటికీ రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి కొందరు చేస్తున్న విధ్వంసకచర్యలే కారణం అని నిర్ధారణ అయినది. రైలుమార్గంపై కావలా పెట్టుటవల్ల ఈ విధ్వంసకచర్యలను నివారింప వీలుకావచ్చు. కాని దేశంలోని అన్ని రైలు మార్గాలపైనా, సర్వకాల సర్వావస్థలలోనూ కావలా ఉంచడం సాధ్యం కాదని రైల్వే శాఖా మంత్రి అంగీకరించారు.

కాని ఒకసారి ప్రమాదం సంభవించినదోటగాని, విధ్వంసక చర్యలు జరుప ప్రయత్నించినదోటగాని, అధికారులు తగిన బందోబస్తు చేస్తున్నారని వీరు హామీ ప్రకటించారు. పంజాబ్ మెయిల్‌కు గతవారం సంభవించిన ప్రమాదం వివరాలను విచారిస్తే అలాటి దేమీ జరుగుచున్నట్లు కన్పించదు. కొంతకాలం క్రితం ఇవ్వాడు ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే "ఫిష్ ప్లేట్లు" తీసివేయడం జరిగిందని ఒక పోలీసు అధికారి ప్రకటించాడు. ఇది జరిగి ఒక మాసంరోజులైన కాకముందే అదేప్రాంతంలో తిరిగి "ఫిష్ ప్లేట్లు" తీసివేయడంవల్ల ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనినిబట్టి అధికారులు తగిన జాగ్రత్త వహించడం లేదని భావించక తప్పదు.

ఈ విధ్వంసక చర్య లన్నిటికీ వాస్తవంగా కారణం రాజకీయాలే కావచ్చు. కాని వాటి నివారణకు ప్రభుత్వం అనుసరిస్తున్న మార్గాలు ఫలప్రదం కాగలవని చెప్పడానికి వీల్లేదు. విధ్వంసకచర్యలు ప్రస్తుతం గ్రామాలకు, రైలుమార్గాలకు మాత్రమే పరిమితమై ఉండవచ్చు. ఈచర్యలు ఘోరోన్ముఖ మౌతున్నవని అందుకు కారకులైన రాజకీయ పక్షములు భావించిన, ఇతర శాఖలకు, ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపింపవచ్చు. ఆ ప్రమాదాన్ని నివారించడానికి ప్రభుత్వము సరియైన కార్యక్రమమును నిర్ణయించుకొనవలసి యున్నది. అట్టి కార్యక్రమము సమగ్రమై యుండవలెను.

సింధు నూత్న మంత్రివర్గం

ప్రధానిగా కాజీఫజ్లుల్లా ప్రమాణ స్వీకారము

కరాచీ, మే 8: సింధు ప్రధాని యూసుఫ్ హారూన్ నేటిప్రొద్దుపోయిన తన మంత్రివర్గ రాజీనామాను గవర్నరుకు సమర్పించారు. గవర్నరుగారు రాజీనామాను అంగీకరించెను. సింధు ఎసెంబ్లీ పార్టీవారు హోంశాఖ మంత్రియగు కాజీ ఫజ్లుల్లాను క్రొత్త నాయకుడుగాను, మీర్ గులామ్‌అలీ టాల్‌పూరును ఉపనాయకుడుగాను ఎన్నుకొనిరి. పార్టీవారు నాయకుని ఉపనాయకుని ఎన్నుకొన్న తరువాత కాజీఫజ్లుల్లాగారు ప్రధానిగా ప్రమాణము గైకొనిరి. ఆతనితోబాటు హారూన్ మంత్రివర్గమునందలికిన్న ముగ్గురుమంత్రులుగూడ ప్రమాణములు స్వీకరించిరి. విభజనానంతరం యిది అరవ మంత్రివర్గము. అందరికంటె ఎక్కువకాలము అనగా 14 మాసములు రాష్ట్ర ప్రధానిగా మండిన కీర్తి హారూనుకు దక్కినది. ఈ 14 నెలలలో ఆయన రెండుసార్లు తన మంత్రివర్గమును పునర్నిర్మించెను. ప్రస్తుతము రవ మంత్రిని నియమింపవలదని పార్టీవారు ప్రధానిని ఆదేశించిరి. ఆస్ట్రేలియాలో హైకమిషనరుగా నియమింపబడుటచేత హారూన్‌గారు రాజీనామా నిచ్చిరి.

అజంజాహి మిల్లు కార్మికసంఘ సభ

నాయకులను విడుదల చెయ్యాలని తీర్మానం

పానమకొండ, మే 8: అజంజాహి మిల్లు కార్మికసంఘ సర్వసభ్య సమావేశం ఎం. ఎస్. రాజలింగంగారి అధ్యక్షతను నేడిక్కడ జరిగినప్పుడు, సంఘ అధ్యక్షుడు కార్యదర్శులైన కె. సుదర్శన్, ఎ. సత్యనారాయణలను అరెస్టుచేసినందుకు నిరసన తెలియజేస్తూ, వారిని వెంటనే విడుదల చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానంచేశారు. అనామానంమీద ప్రభుత్వంచేస్తున్న అరెస్టులవల్ల కార్మిక వర్గాలలో నానాటికి అసంతృప్తి పెరిగిపోవుచున్నదనీ, అందుచే ప్రభుత్వం అటువంటివారినందరిని విడుదలచేసి మామూలు పరిస్థితిని నెలకొల్పవలసిందనీ కోరుతూ తీర్మానంచేశారు. ఏమా దేశంలో బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు, మగ్గు సూదన రావుగార్లు కార్మికులు క్రమశిక్షణతో శాంతియుతంగా ఉండాలని ఉద్బోధించారు.

మన్రో జామీను దరఖాస్తు విరాకరణ

హైదరాబాదు, మే 8: హైదరాబాద్ సైన్యానికి చెందిన కల్నల్ మన్రో దరఖాస్తు. పెట్టుకోబడిన జామీను దరఖాస్తును హైదరాబాద్ ఫిఫ్త్ సిటీ మాజిస్ట్రేటు తారాచంద్ సప్తగారు త్రోసివేశారు. ప్రభుత్వస్థానాన్ని గుర్తించియోగం చేసిన నేరానికి యితనిని ఏప్రిల్ 12వ తారీఖున అరెస్టు చేశారు. మన్రోపైన మరి నలుగురిపైన మే నెల 26వ తారీఖుపత్రం ఒకటి దాఖలు చేయబడినన్నది. ఈ నలుగురి పేర్లు అమీరుద్దీన్ ఖాన్, పాలాలీఖాన్, సలాముద్దీన్, అహమ్మద్ అలీఖాన్. ముస్తఫా వాగ్మూలం చేసు రికార్డుచేయబడింది. ఈ కేసులో యితను అప్రూవరుగా మారవచ్చని తెలుస్తున్నది.

"నిద్రాభంగం చేయవద్దు"



కంట్రోళ్లు తక్షణం రద్దుకావాలంటారు డా॥ భట్టాభిసీతారామయ్యగారు—నేషనల్ హెరాల్డు సౌజన్యంతో.

కాలక్షేపం

"వండనలయదు వేపుకు వచ్చి లేని
నన్నపూర్ణకు నద్దియానకనిగృహిణి
నతిథులే తేర నడికి లేమైనపెట్టు
వలయు భోజ్యంబులింటనవ్వారిగాగ."

అతిథి సత్కారములు చేయడంలో ప్రవరు డెంత విసువు విరామం లేనివాడో ఆయనభార్య (ఆమె పేరేమిటో తెలియలేదుగాని) ఆ సోమిదేవమ్మగారు కూడా ప్రవర సోమయాజులుగారివలెనే అతిథులకు ఇంట్లో వండి పెడ్డించుటయందు అలసట అనేది లేకుండా అహోరాత్రాలు నడుముకట్టుకొని, ఆమె సాక్షాత్తు అన్నపూర్ణాదేవియే యను నంతటి ఆఖండ కీర్తి ప్రతిష్ఠలు పొందగలిగినది. "అటువంటి సోమిదమ్మ సౌభాగ్యవతియైభర్జింపఁ..... గాపురమొప్పువానికిన్" అని మనుచరిత్రలో అల్లసాని పెద్దనగారు ప్రవర సోమయాజి సంసారసౌఖ్యమును మూడు మాటలలో మచ్చటగా వర్ణించి ఆంధ్ర సారస్వతంలోనే కాదు, ఆంధ్రుల హృదయంలో అచ్చుపడ్డారున్నారు. అయితే, అవిధంగా అర్ధరాత్రి వేళ కూడా ఆమె వండి వార్చి పెడ్డించగల్గుటకుగాను, ఆమెకు వంట్లో మంచిశరీరదార్ఢ్యం ఉన్నదని పూహించాలి. ఇంట్లో తగినంతమంది వుకర్లు చాకర్లు వగైరా దాసదాసీజనం కూడా ఉన్నదని ఊహించాలి. అంగబలం ఎంత ఉన్నప్పటికీ, ఒళ్లుదాచుకోకుండా కష్టపడి, తనగృహస్థధర్మంలో తాను భర్తకు తగిన సహధర్మచారిణియై చివటి, కుంటి గ్రుడ్డివాళ్లకుగాని, బిచ్చగాండ్లకుగాని బ్రహ్మచారులకుగాని జటులకు పరివ్రాజకులకు స్వాములవార్లకు అతిథులకు, క్షపణకులకు అవధూతలకు, కాపాలికులకు మొదలైన అనాథులకుగాని బిక్షులొసంగి అన్నదానముచేసినది. గార్హస్థ్య ధర్మమునకు మరొకటి సాటిరాదనియు, యీ గార్హస్థ్య ధర్మమును సక్రమంగా నిర్వహించుటవల్లనే జన్మసార్థకమొనర్చుకొని తరియించి ముక్తిని పొందవచ్చుననిన్నీ ఆమె లోకానికి ఋజువుచేసింది "బధిర పంగ్వంధ భిక్షుక బ్రహ్మచారి, జటిపరివ్రాజ కౌక్షధ క్షపణకావధూత కాపాలికాద్యనాథులకుగాన, భూసురోత్తమ గార్హస్థ్యమునకు సరియెకా?" అని ప్రవరుడు అవధ్యాప్రాయుడైన బ్రాహ్మణగృహస్థుగా కీర్తి గడించాడు.

* * *

అయితే యీ విధంగా సంసారయాత్ర సాగించవలెనంటే అంగబలం ఉన్నంత మాత్రమున చాలదు. అర్థబలంకూడా ఉండాలి. ఈ కాలంలో అర్థబలం అంటే పెట్టెలో రూపాయలు సమృద్ధిగా ఉండడమే అని భావిస్తున్నాము. చేతిలో పైసాఉంటే కోతికూడా కొండమీద నుంచి దిగివస్తుంది అనే అభిప్రాయం ఏర్పడింది. కాని న్యాయంగా సవ్యంగా సంసారంచేసే సంసారికి సమృద్ధిగా విత్తం లభించగల కాలమిదికాదు. అతిథి సంతర్పణలు చేయవలసిన కాలం అంతకన్నా కాదు. స్వాములవార్లకు భిక్షులు చేయడం అంటే సంసారికి కఠిన శిక్షగా పరిణమిస్తుంది. పొన్నల లెక్కను అన్నం తినవలసిన రోజులు "అన్నపూర్ణాయింటిలోపల అన్నమే కరువాయెరా" అని అల్లాడవలసి వచ్చింది. అందుకనే "వలయు భోజ్యంబు లింట నవ్వారిగాగ" అని పద్యం ముగించారు. కావలసిన సామగ్రులన్నియు సమృద్ధిగా తొమరి తిపరిగా యింట్లో నిండిఉండేవంటల్లనే ఆమె గృహిణియని చేసు పొందకల్గింది. తన భర్తకు సహధర్మ చారిణీమణి అనేప్రతిష్ఠ ఆమెకు దక్కింది. అందుకనే వారియింట్లో "యోగిజనంబు పంతక్తి స్నాన విధాన్నపానముల పంతపముందుదు బోవు నిచ్చలున్" అన్నారు పెద్దన్నగారు.

* * *

బహుశః పెద్దన్నగారి యింట్లోనే యీ విధంగా నిరతాన్నదానం జరుగుతూ ఉండేదేమో! పెద్దన్నగారు మాత్రము పాడి పంటలు సమృద్ధిగాగల సంపన్నగృహస్థుకాడా? కృష్ణదేవరాయలవారు ఆయనకు ఏ విధమైన లోపమూ చేయలేదని ఆంధ్రకవితా పితామహుడే చెప్పకొన్నాడు. "అనేకాగ్రహారంబు లడిగిన నీసుల యందు నిచ్చె" అని రాయలవారి అదరాభిమానములను ఆచంద్రతారార్కంగా కీర్తించారు. అగ్రహారాలు అడిగిన రోజులవి. అగ్రహారాలు రద్దుచేసెకిరోజులవి. తెనుగు పండితులను "దీనారటంకాల దీర్ఘపాడుచిన" రోజులవి. తెనుగు పండితులను బడిపంతుళ్ళనుగా చేసిన సాహిత్య రథమును లాగెడి బండి ఎద్దులనుగా చేసిన రోజులవి. ఆంధ్రసామ్రాజ్యం ఉచ్చదశకు నందినకాలమది. ఆంధ్రులు స్వరాష్ట్రమునేది సాధించలేక అల్లాడుచున్న దినము లివి.

* * *

కాలం మారింది కావ్యజగతి కూడా మారింది. సుభిక్షమైనకాలంలో సువాసినీ ధర్మం సుఖంగా సాగింది. ఈ దుర్భిక్ష కాలంలో ఆనాటి సువాసినీ ధర్మం స్మరించి సాగించినప్పటికీ అది పూర్వ సువాసినీ ధర్మంగానే ఉంది. లేదా, "ఆ" పూర్వసుందరుగల "అపూర్వ సువాసిని" ధర్మంగానైనా అవతరిస్తుంది.

* * *

ఇతర ఆశ్రమ ధర్మములు ఇదివరకే తిలక్రింతులైనాయి. బ్రహ్మచర్య వానప్రస్థ సన్యాసాశ్రమములు ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారంలోని చెదలుతిన్న తాటియాకు గ్రంథములవలె పూజ్యములైనవి. ఇక మిగిలింది గృహస్థాశ్రమం ఒక్కటే. ఏ యితర ఆశ్రమంతోనో పోల్చి చూచినప్పటికీ "గార్హస్థ్యమునకు సరియే" యని పెద్దన్నగారు గృహస్థాశ్రమమునకు సాటిలేనిదైన ఆశ్రమమింకొకటి లేదన్నారు. కాని పెద్దన్నగారివంటి పెద్దలకు యీనాటి గృహస్థాశ్రమం పదతి చాలా అప్రాచ్యంగా కన్పించవచ్చు.

* * *

భారతదేశంవంటి మన ప్రాచ్యదేశంలో ఎట్లాఉన్నప్పటికీ, ఇంగ్లాండువంటి పాశ్చాత్యదేశంలో అప్రాచ్యంగానే ఉంది. ఇంగ్లాండులో పస్తులు ఖరీదులు ఎక్కువౌతున్నాయనే కారణంచేత సమ్మె చెయ్యాలని ఆంగ్లేయ గృహిణులు నిశ్చయించారట. ఇందుకు ఇంగ్లాండు ప్రభుత్వ ఆహారశాఖామంత్రి కూడా సమ్మతించినాడట. అంటే అర్థమేమిటి? ఆయన ఇంట్లో ఆయన భార్యకూడా ఒక గృహిణీమణియైనందుచేత ఆమె కూడా సమ్మెచేస్తున్నదని ఊహించాలి. ఆహారమంత్రిగారి పొరసాని ఆహారమంత్రిగారికి రొట్టెలు పెట్టదేమో. అయితే తినమట్టుకు తాను ఆకలితో మాడుతుందా? అంతపని మంత్రిసానిచేస్తే మంత్రి ఎట్లా ఊరుకుంటాడు? పిల్లలకైనా అన్నం పెట్టదటారా? బహుశః గృహిణులందరూ వంటగదిలోకి రాకుండా పడకగదిలోనే భీష్మించి అంపశయ్య మీదనుంచి ఉత్తరాయణ పుణ్యకాలంవరకు కదలకుండా పడున్నట్లుగా శయన స్తంభనం చేస్తారా? కార్మికులు సమ్మెచేస్తే హెచ్చు వేతనములు కావలెనని సమ్మెచేస్తారు. ఇది కార్మిక స్తంభనం వంటిదికాదు. ఇది గృహిణీ స్తంభనం.

* * *

వీరు సాగించే సమ్మె ఏమిటయ్యా అని పరిశీలించగా, బజారులో చేపలు కొనగూడదని సమ్మెచేసి మత్స్య బహిష్కారం చేస్తున్నారట. చేపలమీద కంట్రోలు తొలగించగానే వాటి ఖరీదులు మించి మితిమీరి మిట్టిమీనై, యీ గృహిణులకు అలవికానివై యున్నవి. అందువల్ల మీన ములపైన యీ మీనాక్షులు ధ్వజమెత్తి వారసులలో అన్యక్తంగాని అవికకంగాని కన్పించదు. ఇలా చేయుటవల్లనే వీటి విలువ తగ్గుతోంది. ఇక మీనాక్షేనుడైన మన్మథుడుకూడా అమీనాక్షులపై ధ్వజమెత్తలేడనుట నిస్సంశయం.

"చిత్తజుడల్గి తూపు మొన
దేసినజేయగనిమ్ము; వైద్యజం
బెత్తిన నెత్తినిమ్ము వచి
యించెద గల్గినమాట గట్టిగా
నత్తరశాయ తేక్షణ
కటాక్ష విలాస రసప్రవాహముల్
కుత్తుకబంటి తామరల-
కున్ దలయున్కలు గందుమీలకున్"

మీన కేతనుడు పద్మముచే తన బాణముగా సంధించిన అప్పటికీ చేపచే తన జెండా మీద చిహ్నంగా ఉంచుకొని, ధ్వజమెత్తివప్పటికీ, ఆపద్మములు గాని, గందుమీలు (చేపలు)గాని పద్మమువంటియు, చేపవంటియు చంచలతనేత్రములు గల ఆతరశాయ తేక్షణయొక్క క్రీగంటి చూపుల శోభారసప్రవాహమునకు నిలువలేవు. ఆ ప్రవాహములో వాటికి తలమున్కలుగాక తిప్పగు. చేమకూర వేంకటకవి చెప్పిన యీ పద్యగ్రన్థార్థం చూచియే కాబోలు, చవులూర రచించిన విజయవిలాసమును రుచిచూచి, సెబాస్! అని రామలింగడుకవి మెచ్చి, చేమకూర దివ్యమైనపాకంలో పడినదన్నాడు

ఆంగ్లదేశపు కొరసానులు కూడా సమ్మెలు చాలించి ఇమ్ముగా వంటలు చేయుగల కొమ్మలని నమ్మి వారిశోరికవమ్ముచేయమని ఆంగ్లదేశ ఆహారమంత్రి కివి మా జోహారులు.

"ఇండో చైనాకు అమెరికా సత్వరమే సహాయపడాలి"

లేకపోతే భారతదేశానికి కూడా ప్రమాదకరమని హాఫ్‌మన్ హెచ్చరిక

వాషింగ్టన్, మే 8: మార్షల్ పథక నిర్వాహకుడైన పాల్ హాఫ్మన్ నేడిక్కడ "యు. ఎస్. న్యూస్ అండ్ వర్ల్డు రిపోర్టు" అనే వారపత్రిక విలేఖరితో ప్రసంగిస్తూ, ఇండో-చైనా విషయంలో అమెరికా తక్షణమే కలుగజేసుకోవాలనీ, లేకపోతే పరిస్థితి మన చేయి దాటిపోతుందనీ హెచ్చరిక చేశాడు.

"ఇండోచైనాకు తగిన కార్యక్రమం ఒకటి తయారుచేసి దానిని మనమంటనే ఆచరణలో పెట్టవలసిన ఉపక్రమించాలి. ఇప్పటికన్నక కాలహరణంచేస్తే ఈ సంక్షోభం క్రమంగా ఇండియాకు కూడా వ్యాపించే సావకాశం ఉన్నది.

ఇండోచైనాలో క్రొంచినాగు కావలసిన త్వరగా పని సాధించలేకపోతున్నారు. మనం వెంటనే నడుం కలుగజేసుకుంటే తప్ప లేకపోతే ఇండోచైనా మనకు దక్కదు.

ఇండోచైనా మన చేయి జారిపోయిన తర్వాత, ఒకదాని ఫలితంగా మిగిలిన దేశాలు కుర్చుటవలు అనివార్యక్రమంలో సంభవించి చివరికి ఇండియాకూడా ఈసుడిగుండంలో చిక్కుకోవచ్చును.

మనకు ఇక ఆశే స్వయధిలేదు; కేవలమిగిలిపోతోంది! సకాలంలో కార్యాచరణకు ఉపక్రమించి దేశీయశక్తులను కూడగట్టుకున్నట్లయితే, మనకు సాధ్యంకానిది ఏమీ ఉండదు.

అమెరికా ప్రస్తుతం చేస్తున్న సహాయం ఇండోచైనాకు ఒక మూలకుకూడా చాలదు. మనం వెంటనే పూనుకొని ఏదో ఒకటి చెయ్యాలి. పూర్వనిర్ణయానుసారం యూరోపియ పునర్నిర్మాణ కార్యక్రమం 1952 లో సమాప్తం అవుతుందనీ, అతరువాత రష్యా ప్రతిఘాతోద్యమాన్ని రాజకీయ, ఆర్థిక, సమాచార రంగాలలో కొనసాగించటం అవుతుందనీ హాఫ్మన్ అన్నాడు.

ఈ ప్రతిఘాతోద్యమం క్రింద 150 మిలియన్ డాలర్లు 100 కోట్లుదాకా ఖర్చు పెట్టవలసి ఉంటుందని హాఫ్మన్ అన్నారు.

పాశ్చాత్య సాగరతీరపు ఇంతటి ఘోర నిమగ్నపరిక్షకు ఇంకెవరు కొన్నదూ లేట్టస్థితిలేదనీ, ఈ పరీక్ష అపూర్వమైనదనీ ఘోరమైనదనీ అంటంలో అతిశయోక్తి లేశమైనా లేదని హాఫ్మన్ అన్నారు.

ఉరుములు మెరుపులు

దుర్గాను మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగే అవకాశ మేమైనా ఉన్నదా అన్న ప్రశ్నకు, 'అలాంటి ప్రశ్నలు ఇప్పుడు అడగవద్దు' అని ప్రకాశంపంతులుగారు సమాధానమిచ్చారు.

—సికింద్రాబాద్ వార్త.

తినబోతూ రుచి అడగడం దేనికని పంతులుగారి భావం అయి ఉండవచ్చు.

* * *

సార్వజనీన విద్యావిధానాని కిది సమయం కాదంటారు. ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు.

ప్రజలకు అసలే మతిలేదని అధికారులు ఆందోళన చెందుతున్న ఈ రోజుల్లో వదవేస్తే ఉన్న మతి కూడా పోతుందని వీరి భయం!

* * *

గుంటూరుజిల్లాకామానువద్ద కుగ్రామంపై కమ్యూనిస్టుల దాడి; బల్లూ(భానుడు)పాలెం గ్రామస్థులు ఎనిమిదిమందికి తీవ్రగాయాలు.

—గుంటూరు వార్త.

పేరు గొప్ప, ఊరు దిబ్బ అని కమ్యూనిస్టులు జావించి ఉంటారు.

* * *

కోయప్రజలు కమ్యూనిస్టుల మోసంలో చిక్కుకొనరాదని పాల్వంచతాలూకా కోయజన మహాసభకు అధ్యక్షత వహించిన దుర్బా కన్నయ్యగారు హెచ్చరించారు.

ఆ మోసం కమ్యూనిస్టులే అని ముందుగా తెలుసుకోవడం ఏలాగో చెప్పారు గాదు కన్నయ్యగారు.

* * *

రాబోయే కాలంలో స్వతంత్ర ప్రజలు, దేశాలు అగ్నిపరీక్షలకు గురి కానున్నారు.

—అమెరికా విదేశాంగ కార్యదర్శి.

అగ్నికి గురి కాకుండాఉంటే పరీక్ష లెన్నయినా పరవాలేదు: అయితే పరీక్ష లైపోయింతరవాత వచ్చేది మందు వేసవిగదా!

* * *

"కేంద్ర మంత్రిపదవికి రాజాజీ అంగీకారం: విదేశాంగశాఖపై అధ్వర్యం"

—ఢిల్లీ వార్త

తాంబూలాలిచ్చేశాను. ఇక తన్నుకో చావండన్నారు అగ్నిహోత్రావధాన్లు.

* * *

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పక గెలుపొందగలదని కాళేశ్వరరావుగారు ఆశపడుతున్నారు. —విజయవాడ వార్త.

కాళేశ్వరరావుగారి ఈ 'ఆశ' వ్యక్తిగతమైంది కాదు కనక పూర్వచరిత్ర పునరావృత్తం కాదనే అందరూ ఆశపడవచ్చు.

* * *

ప్రజలను దోచుకునే విధానం పోతేనేగాని కమ్యూనిస్టు పీడ తొలగదని స్వామి రామానందతీర్థగారు ఉద్ఘాటించారు.

—పూనా వార్త.

జమీందారీ విధానాన్ని రద్దుచేసినప్పటికీ ఈ దోపిడి విధానాన్ని రద్దుచేయమని స్వామిజీ అభిప్రాయంకాదని ఆశించవచ్చు!

* * *

దైవభక్తి, మతవిశ్వాసంలేక ప్రపంచం చెడిపోతున్నదని మంత్రి మాధవమేనన్‌గారు హెచ్చరించారు.

ప్రభు భక్తి లేక ప్రజలు, ప్రకావిశ్వాసం లేక ప్రభుత్వాలూ చెడిపోతున్నట్లు!

* * *

అంతర్జాతీయ వ్యాపార రంగంలో సోవియట్‌వర్గానికి చెందినదేశాలు విజృంభిస్తున్నవి

—గ్లోబ్ వార్త.

'రంగం' అంటే సరి. అది ఏరంగమైనా, ఏరంగం వేయడమే రష్యా విధానం. ఆశ్రిత రాజ్యాలు విజృంభించక ఏం చేస్తవి?

"రష్యా లేని ఐక్యరాజ్యసమితి వ్యర్థం' నిరర్థం."

—అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్‌కు భారతప్రధాని జవాబు.

కర్ణుడు లేని భారతంలాగా రష్యా లేని సమితి రక్తి కట్టదన్నమాట.

* * *

"ఒక విష్‌ప్లేటు తొలగించడానికి పున్నది. ఒక పట్టా రెండు చివరలా విడదీయబడి, కొద్దిగా లోపలికి జరుపబడివున్నది. ఇది ఎవరో బుద్ధిపూర్వకంగా చేసిన పనే అనడానికి సందేహమేమీలేదు."

—సంగాలు మెయిల్ ప్రమాదంపై బీహార్ సి. ఐ. డి. ఉద్యోగి ప్రకటన.

'బుద్ధిపూర్వకంగా' అనడంకంటే అపర బుద్ధి....పూర్వకంగా చేసిన పనే అనడం ఉచితం. ఏదైతే ఏమి 100 మందిని పొట్టన పెట్టుకున్నారు.

* * *

'ఒక స్వతంత్రరాజ్యం తాలూకు మంత్రి ఇంకొక స్వతంత్రరాజ్య ప్రభుత్వ వర్గంతో కలసి పనిచేయడం ఏ రాజ్యాంగ విధానంలోనూ ఇమిడరుసులేదు. ఇది పని విని ఎరుగని అపూర్వవిషయం. అందుచేత నెహ్రూ రియాకతాలీ ఒప్పందం ప్రయోజనకరమైనదే ననే నమ్మకం నాకు కలిగింది'

—డా॥ విశ్వాస్ విశ్వాసం.

డా॥ విశ్వాస్‌కు సంబంధించినంత వరకూ ఒప్పందం 'స్వ'ప్రయోజనకర మైనట్టిదేనని వంగరాష్ట్రపు హిందూమహాసభ నాయకుల 'విశ్వాసం'

* * *

'ముడిపత్తి కంట్రోలుతో చేనుకనగకు ముడి'

—ప్రభుత్వానికి బొంబాయి మిల్లు యజమానుల సూచన.

చేనిపోని "మాటాముష్ట" పెద్దలంతో వీరికి వీరే సాటి!

—సంచారి.

"రైలు ప్రమాదాలను అరికట్టడంలో ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తత వహించి సహాయపడాలి"

తొలగించడానికి వీల్లేని ఫిష్‌ప్లేట్ల ఏర్పాటు: రేడియోలో గోపాలస్వామయ్యంగార్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 8: "విధ్వంసకచర్యలను అరికట్టుటయు, విధ్వంసకులను పట్టియిచ్చుటయు తమ పవిత్రబాధ్యతయని భారత మహాజనులు గ్రహించి అప్రమత్తులుగానుండి యిట్టి చర్యలు అసంభవమగునట్లు చేయవలెను" అని భారతప్రభుత్వ రవాణాశాఖ మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారు యిటీవల సంభవించిన రైల్వే ప్రమాదములనుగూర్చి నేటిరాత్రి రేడియో ఉపన్యాస మొసంగుచూ చెప్పిరి.

"వెలుపలివారి అపసవ్యపు నాయకత్వమును అనుసరించి, ప్రజల ప్రాణములకు అపాయము, రైల్వేఆస్తికి నష్టము కలుగజేయు పనులను ప్రోత్సహించువారు మీలో చెదరుగా, స్వల్పముగా నున్నారు. వీరిని కనిపెట్టి, మీలోనుండి తొలగించుట విధి" అని రైల్వే పనివారి నుద్దేశించి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు ఉద్బోధించిరి.

నిన్న పంజాబు మెయిలుకు జరిగిన ప్రమాదము విషయమై శ్రీ అయ్యంగారు ప్రస్తావించి, ఈ ప్రమాదములో 82 మరణించి, 100 గాయపడిరని, ఇటీవల యింత ఘోరప్రమాదము జరిగి యుండలేదని, ఈ మహావిపత్తు ప్రజలను ఆందోళనా పూరితులను గావించుట సహజమగుటచేత తన భావములను ప్రజలకు తెలుపుచుండెనని చెప్పిరి.

ఇటీవలి మాసములలో అనేక రైల్వే ప్రమాదములు జరిగినను జనసమ్మతము విశేషముగా నున్న ప్రమాదములు మూడు మాత్రమేయని అయ్యంగారు చెప్పిరి. రైల్వేలలో ప్రమాదములను సంపూర్ణముగా వారింప వీలులేనియెడల వానిని సాధ్యమైనంతవరకు తగ్గించు సమస్యను తాను, రైల్వేబోర్డువారు నిరంతరముగా శ్రద్ధతో విచారించుచుండిరని, రైల్వే ప్రమాదములనుగూర్చి చీఫ్ కమిషను గావించుచున్న విచారణ సాగుచున్నదని, తాను రైల్వేబోర్డువారు, రైల్వేల జనరల్ మేనేజరులు కలిసి చర్చించిగావించిన నిర్ణయములు శీఘ్రముగా అమలు చేయబడుచున్నవని అయ్యంగారు చెప్పిరి.

రైల్వే ప్రమాదములకు కారణములనేకమని, కొన్నిటికి రైల్వే ఉద్యోగుల అశ్రద్ధ మరికొన్నిటికి యంత్రములు సరిగా పని చేయకపోవుట కారణమని అయ్యంగారు చెప్పుచు విధ్వంసక చర్యలు రైల్వేలకు బహిర్భూతమైనవనిరి. ఈ విధ్వంసక చర్యలు మహాపాపకార్యముల క్రిందికి వచ్చునని, బాధ్యతలేని ఉన్మత్తులు పిరికి పందలు, ఏపాపము నెరుగని పురుషులకు స్త్రీలకు, పిల్లలకు అపాయము కలిగించుచున్నారని, బుద్ధి పూర్వకముగా ప్రజల ఆస్తికి నష్టము కలిగించుచున్నారని చెప్పిరి. గత ఆరుమాసములలో జరిగిన రైల్వే ప్రమాదములలో 100 కి 15 వంతులకు మాత్రము విధ్వంసక చర్యలు కారణమని, రైల్వేలను కాపలా కాయువారు, ఇతర శిబ్బంది అప్రమత్తులై యుండనియెడల, ధర్మనిర్వహణ తత్పరులై యుండనియెడల వాటిసంఖ్య యింకను హెచ్చియుండెడిదని అయ్యంగారు చెప్పిరి. అనేక ప్రమాదములు వారింపబడెనని, వాటి విషయమై ప్రజలకేమియు తెలియదని చెప్పిరి. ఇది ముఖ్యముగా శాంతిభద్రతలకు సంబంధించిన విషయమని, ఈ ఉపద్రవము నరికట్టుటకు రాష్ట్రీయ ప్రభుత్వములు రైల్వేలకు సంపూర్ణముగా తోడ్పడెననిరి. ప్రయాణీకులకు కలుగుచున్న ఈ ఉపద్రవమును తొలగించు కృషికి ప్రకలు తోడ్పడగదురనిరి. 'ఇట్టి సహాయము చేయుట వారి విధి. విధ్వంసక చర్యలను అరికట్టుటయు, విధ్వంసకులను పట్టియిచ్చి వారికి తగిన శిక్షలు లభించునట్లు చేయుటయు తమ బాధ్యతయని ప్రజలు గ్రహించి, అప్రమత్తులై యుండి ఇట్టి ప్రమాదములను అసంభవము గావింపవలెను.' అని అయ్యంగారు చెప్పిరి.

ఫిష్‌ప్లేట్లను (పట్టా జాయింట్లు) తీసివేయుట యిప్పటికంటె కష్టముచేయుటకును, రైల్వేపోలీసు తనిఖీదారును బలపరుచుటకును, ఇప్పటికంటె బాగా కాపలాకాయుటకును, లైనుకిరువైపుల నున్న గ్రామస్థుల సహాయమును సమీకరించుటకును తాము చేయుచున్న కృషిని అయ్యంగారు వివరించిరి.

ఇటీవల జరిగిన యే ఘోరప్రమాదములోనూ రైలుకట్ట లోపభూయిష్టముగా నున్నట్లు నిర్ణయింపబడి యుండలేదని అయ్యంగారు చెప్పిరి. రైలు కట్టను బాగా రక్షింపకపోవుటవల్లను, చాలా వడిగా నడుచు క్రొత్త ఇంజన్ల బరువును రైలుకట్టధరింపజాలకపోవుటవల్లను ఈ ప్రమాదములు జరుగుచున్నవని కొందరు విమర్శించుచుండుటచేత తానీ విషయమును యిచ్చటప్రస్తావించుచుండెనని రి. అమెరికా, కనడాల నుండి దిగుమతియైన ఇంజన్ల మూలమున ఈ ప్రమాదములు జరిగెననుటకు సాక్ష్యమేమియు లేదనిరి. రైల్వే ఉద్యోగుల అశ్రద్ధవల్ల అనేక ప్రమాదములు జరిగినప్పటికి అవి స్వల్పమైనవిగా నుండెననిరి. ప్రయాణీకుల ప్రాణమును ఆస్తిని రక్షించుట రైల్వే ఉద్యోగీయుల పవిత్ర ధర్మమని ఆయన చెప్పుచు, ఉద్యోగీయులు యేమాత్రము అశ్రద్ధగానున్నను ఘటితములు మహావర్ధదాయకములుగా నుండనవిరి. 10 లక్షలమంది రైల్వేలలో పనిచేయుచున్నారని, వారు చేసిన ప్రశస్తసేవ గర్వకారణమగుచున్నదని ఆయన చెప్పుచు కొందరు అశ్రద్ధ చూపుచుండిరని, అందువల్ల ప్రమాదములు జరుగుచుండెనని చెప్పిరి. శిక్షణ చర్య గైకొనుటవల్ల ఈ అనర్థము తొలగజాలదని, ప్రతి రైల్వే ఉద్యోగీయుడు తన ధర్మమును గ్రహించుటవల్లనే ఈ అనర్థము తొలగునని చెప్పిరి.

1948-49 సం॥ములో భారత రైల్వేలు చేరవేసిన ప్రయాణీకులసంఖ్య 1948 సం॥ములో అమెరికను రైల్వేలు చేరవేసిన సంఖ్యకు 6 రెట్లుగా నుండెనని, సరుకుల రవాణా 4 రెట్లుగా నుండెనని అయ్యంగారు చెప్పుచు అమెరికాలో రైల్వే ప్రమాదములో 10 కోట్ల ప్రయాణీకులకు 150 మంది మరణించియుండగా భారతదేశములో 27 గురు మాత్రము మరణించిరనిరి. భారతదేశములో ప్రయాణీకులకు ప్రమాద మెంత తక్కువో యిందువల తెలియగలదనిరి. దురదృష్టవశమున యిటీవల సంభవించిన ప్రమాదములను లెక్కలోనికి తీసికొన్నను గత సంవత్సరము ఏప్రిల్ 30 తేదీతో అంతమగు 4 మాసములకంటె ఈ సంవత్సరము ఆ కాలములో రైల్వేల పరిస్థితి హీనముగాలేదని ఆయన చెప్పెను. ప్రయాణీకుల క్షేమము విషయమై నిరాశగాని, భయముగాని లేదని ఆయన స్పష్టము చేసెను. ప్రమాదములను పూర్తిగా వారింపజాలమని ఆయన చెప్పుచు ప్రమాదములను వారించుటకు భారత రైల్వేలు చేసిన కృషి విదేశీయ రైల్వేల కృషికంటె మేలుగానున్నను తనకు సంతృప్తి కలుగకుండెననిరి.

ప్రమాదములను, యెంతవరకు తగ్గింపవీలనునో అంతవరకు తగ్గించుటకు తీవ్ర కృషి చేయవలసి యున్నదని ఆయన చెప్పుచు ప్రజల సహాయములేనిది ఈ పని నెరవేరదనిరి. ఈ సందర్భమున పత్రికలు చేసిన సహాయమునకు అయ్యంగారు కృతజ్ఞత తెలిపి యిట్టి సహాయమే ముందుగూడ చేయుచుండవలెననిరి.

శ్రీ గోపాలస్వామి అయ్యంగారు రైల్వేపనివారి నుద్దేశించి ప్రసంగించుచు ఈ ఉద్యోగులపై చాలా గొప్ప బాధ్యత యున్నదనిరి. వెలుపలివారి అపసవ్యమైన నాయకత్వమునను సరించి, ప్రజల ప్రాణములకు, రైల్వే ఆస్తికి నష్టము కలిగించు పనులను ప్రోత్సహించువారు రైల్వే పనివారిలో చెదరుగా, స్వల్పముగా నున్నారని ఆయన చెప్పుచు వీరిని తమనుండి తొలగించుట పనివారి ధర్మమనిరి. ఈ అకార్యములవల్ల విధ్వంసకులకు ఎట్టి ప్రయోజనములేదని, వారు సంఘమునకు మహాపచారముగావించుచున్నారని, ఈఅకార్యములవల్ల భక్తిశ్రద్ధలతో పనిచేయు అధిక సంఖ్యాకులకు అప్రతిష్ఠ వచ్చుచున్నదని అయ్యంగారు చెప్పిరి. 'రైల్వేవారి శిక్షణ నిర్బంధనలు వారికి వర్తింపజేయబడును. కోర్టులు వారిని శిక్షించును. కాని ఈ విధముగా వారికి శిక్షపడుట నాకు అంత ఇష్టములేదు. మీరే వారు మీతో కలిసి యుండుట దుర్భరము చేయవలెను' అని శ్రీ గోపాలస్వామి అయ్యంగారు చెప్పుచు ఉపన్యాసము ముగించిరి.

ఆంధ్రైక్యతకు నాశక్తి యుక్తు లన్నిటినీ వినియోగిస్తాను"

కళా వెంకట్రావుగారి హామీ

చెన్నపట్నం, మే 9: ఆంధ్రైక్యతా సాధనకు తమశక్తియుక్తు లన్నిటినీ వినియోగిస్తానని ఆ. భా. కాం. కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు ఢిల్లీనుంచి విమానంలో వచ్చిన వెంటనే ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా తెలిపిరి. ఆంధ్ర పత్రిక ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు వారిచ్చిన సమాధానాలీక్రింద ప్రచురించుచున్నాము:—

ప్ర: మద్రాసు రాజకీయాలను గూర్చి వర్కింగు కమిటీవారు గావించిన తీర్మానమునుగూర్చి తమ అభిప్రాయమేమి?

స: పండిత నెహ్రూ, సర్దార్ పటేల్ గారలు మన అందరికీ గొప్ప నాయకులు. కాంగ్రెసువాదులైన వారందరూ వారి పలహాను గౌరవించి శిరసావహించవలసి ఉన్నది. ఉత్తరాదికి, దక్షిణాదికి, తూర్పుకు, పశ్చిమానికి వారుతలో న్యాయం అవలంబించరు. కాని వ్యవహారం సుఖాంతం కావటం సంతోషం.

ప్ర: కార్యవర్గంవారి తీర్మానం స్పష్టంగా లేనందున దాన్ని వివరించి చెబుతారా?

స: దాన్ని ఇంకా వివరించి చెప్పవలసిన పనిలేదు. అది స్పష్టంగా, సులభంగా ఉన్నది ఎవరైనా దాన్ని వక్రించిభిన్నార్థం చెప్పజూస్తే జరగబోయే విషయాల వల్ల వర్కింగు కమిటీవారి ఆంతర్యం బోధపడగలదు.

మంత్రివర్గ పునర్నిర్మాణం

ప్ర: మద్రాసులో మంత్రివర్గ పునర్నిర్మాణము కానున్నదను వార్తలనుగూర్చి ఏమందురు?

స: మీరు ఇప్పుడు చెబితే వింటున్నాను.

ప్ర: కాంగ్రెసులోని అందరికీ ప్రాతినిధ్యమైన మంత్రివర్గం ఏర్పడటం దేశానికి క్షేమంకాదా?

స: ఇప్పుడుగూడా కాంగ్రెసు వారందరికీ ప్రతినిధులైనవారే మంత్రివర్గంలో ఉన్నారు. ఇప్పటి ప్రధాని పార్టీ నాయకునిగా ఎన్నుకోబడినప్పుడు వ్యక్తి రేకంగా ఓటుచేసినవారిని గూడా మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ఆ భావమే ఇప్పుడునూ వారిలో ఉన్నది.

ప్ర: ప్రకాశంగారిఅనుచరుల కేవారికి మంత్రివర్గంలో ఇప్పుడు స్థానంలేకపోవడం లోపంగాదా?

స: ప్రకాశంవర్గం అనేది కాంగ్రెసులో ఉన్నదని నేను అంగీకరించను. కాంగ్రెసులో వ్యక్తిగతమైన వర్గాలే లేవు.

ప్ర: ఆంధ్రనాయకులు ఏకం కావలెనని పైవారు తెలిపినదానికి ఏమి చెబుతారు?

స: ఆంధ్రదేశంలో కాంగ్రెసును బలపరచడానికి నన్ను, రంగాగారిని, ప్రకాశంగారిని కృషిచేయవలసిందిగా సర్దార్ పటేల్‌గారు హితవిచ్చారు. దీనికి ఈ మధ్య మద్రాసు శాసనసభ కాంగ్రెసు పార్టీ ఉదంతానికి ముడిపెట్ట నవసరం లేదు. మేమందరమూ కలసి పనిచేయవలసిందని గట్టిగా సర్దార్ సలహాఇవ్వడం చాలామంచివిషయమే. సబబైన పరిష్కారానికి నావంతుకు నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ఆంధ్రులు ఏకంగా ఉంటే కాంగ్రెసుకు పెద్ద అండ. మద్రాసు శాసనసభ రాజకీయాలతో సంబంధంలేకుండా స్వతంత్రించి పటేల్ గారు ఈరాజీమార్గాన్ని సూచించినందుకు కృతజ్ఞుణ్ణి. ఆంధ్ర వ్యవహారములను గూర్చి ఏమీ చెప్పకుండా ఉండటానికి సర్దార్ పటేల్‌కు నేను మాటఇచ్చాను. నా శక్తి యుక్తులన్నిటినీ వినియోగించి ఆంధ్రైక్యతకు నేను పాటుపడటానికి సర్వదా సంసిద్ధుడను."

లండన్‌కు ఎచిసన్ ఆగమనం

లండన్, మే 9: అమెరికా స్టేటుశాఖ కార్యదర్శి డీన్ ఆచిసన్ నేడు పారిస్ నుండి విమానంలో లండన్ వచ్చాడు. గురువారం ప్రారంభమగు అగ్రరాజ్యత్రయ సంప్రదింపులకు ముందుగానే కొన్ని ముఖ్య విషయాలపై బ్రిటిషు విదేశాంగ మంత్రి ఎర్నెస్టు బెవిన్‌తో చర్చించటానికిగాను యీయన వచ్చాడు.

కాంగ్రెస్ పంచాయితీల ఎన్నికల నిర్వహణకు అధికారుల నియామకం

అఖిలభారత కాంగ్రెస్‌సంఘం ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్ జాబితా వివరాలు

విజయవాడ, మే 6: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధీనంలోని తాలూకాలకు, పట్టణాలకు కాంగ్రెస్ 'రిటర్నింగ్' అధికారులుగా ఈ క్రింది వారి పేర్లను అ. భా. కాంగ్రెసు ఎన్నికల సంఘంవారు ఆమోదించారు.

గుంటూరు జిల్లా

(1) పల్నాడు తాలూకా - కె. పి మల్లికార్జునుడు; వినుకొండ- బొడ్డేపూడి వెంకటనారాయణరెడ్డి; సత్తెనపల్లి- ఎక్కలరామయ్య; నర్సరావుపేటతాలూకా- కె ఎన్. రెడ్డి; రేపల్లె (తా) డి. గోవిందదాసు; గుంటూరు (తా) కె. కె. మూర్తి తెనాలి (తా) డా॥ ఎడ్వర్డ్సు; బంగోలు (తా) మురాద్ షా; బాపట్ల (తా) రావి పాటిచౌదరి, గుంటూరు (పట్టణం)- డి. లక్ష్మీబాయమ్మ, తెనాలి (ప)- సి. రాజేశ్వరరావు, బంగోలు (ప) డా॥ ఆశ్వద్ధం నర్సరావుపేట (ప)- ఎస్. అన్నపూర్ణమ్మ, చీరాల, పేరాల- ఎమ్. జగన్నాథరావు, రేపల్లె (ప)- వి. శతగోపాచారి, భట్టిప్రోలు- సి నారాయణమూర్తి, మంగళగిరి- వెంకటస్వామి, చేబ్రోయి- పి. సి. సుబ్బారావు, బాపట్ల- డా॥ బాలిరెడ్డి, వేటపాలెం- వి. కృష్ణంరాజు.

చిత్తూరు జిల్లా

చంద్రగిరి (తా)- జె. వెంకటరామయ్య శ్రీకాళహస్తి (తా)- పగడాలమను స్వామిచెట్టి, శ్రీకాళహస్తి (ప)-ఒ. ఆర్. కుప్పుస్వామి, పుత్తూరు (తా)-క్రిస్తుదాసు నారాయణచెట్టి, తిరుత్తని (తా)-వి. గురుస్వామినాయుడు, పల్లిపట్టు (తా) చిరంజీవులు, చిత్తూరు (తా)- కె. వి. నరసరాజు, చిత్తూరు (ప)-సి. నరసింహారెడ్డి, పల్మనేరు, కుప్పం (తా)-రఘునాయకులు, పుంగనూరు (తా)-సి. దాసు, మదనపల్లి (తా)-జె నరసింహశాస్త్రి, వాయల్పాడు (తా)-వెంకటకృష్ణయ్య, తిరుపతి (ప)- ఎ. చెంచురెడ్డి.

నెల్లూరు జిల్లా

దర్శి (తా)-డి. మలకొండారెడ్డి, పొదిలి (తా)- ఇంటికృష్ణారావు, కందుకూరు (తా)-తూమాటి వెంకటప్పయ్యనాయుడు, (ప)-బి. సుందరరామరెడ్డి, కనిగిరి (తా) కె. సుబ్రహ్మణ్యం, కావలి (తా)-డి. సుబ్బారెడ్డి, కోవూరు (తా)- పేమారెడ్డి రామరాఘవరెడ్డి, (ప) బి. వి. ఆర్. రెడ్డి, ఉదయగిరి (తా)-తిప్పారెడ్డి రామిరెడ్డి, నెల్లూరు (తా)-టి. ఎల్లమందరెడ్డి, (ప)-వెరుకూరు రామిరెడ్డి, ఆత్మకూరు (తా)-ఎస్. వెంకటరెడ్డి, గూడూరు (తా)- ఎస్. వెంకటస్వామి రెడ్డి, (ప) పి. లక్ష్మణసుప్ప, రాపూర్ (తా)- నక్కా రంగనాయకమ్మ సూళ్లూరుపేట (తా) - కందమాచార్యులు, వెంకటగిరి (తా) అబ్బూరు ఆదిశేషారెడ్డి (ప) డి. దామోదరన్.

కడపజిల్లా

పులివెందుల (తా) - బి. గురివిరెడ్డి కమలాపురం (తా) - డి. రామకృష్ణారెడ్డి ప్రొద్దుటూరు (తా) - ఆర్. రామచంద్రారెడ్డి (ప) - గోవిందరెడ్డి జమ్మలమడుగు (తా) - ఎస్. అశ్వత్థరెడ్డి (ప) - డి. కె. వర్మ బద్వేలు (తా) - వి. పుల్లారెడ్డి రాజంపేట (తా) ఎస్. అయ్యప్ప సెట్టి కడప (తా) - అడుగురు నరసయ్య (ప) - కె. రామిరెడ్డి సిద్ధవటం (తా) - జి. కొండారెడ్డి రాయచోటి (తా) - సుంకు సుబ్బరాయుడు.

కర్నూలుజిల్లా

కర్నూలు (తా) - జి. నాగిరెడ్డి (ప) వెంకటరామరెడ్డి ఫోన్ (తా) - కె. తిప్పన్న పత్తికొండ (తా) - అల్లూరు సుబ్బారెడ్డి, నందికొట్కూరు (తా)- జి. రామకృష్ణరెడ్డి, నంద్యాల (తా) - జి. నరసింహారెడ్డి (ప) - వి. వి. సుబ్బయ్య సిరువెళ్ల (తా) - జి. కేశవరెడ్డి బోయిలకుంట్ల (తా) - పి. సి. సుబ్బారెడ్డి కంబం (తా) - జి. మహానందరెడ్డి, మార్కాపురం (తా) ఎ. రాజశేఖరరెడ్డి బంగనపల్లి (తా) - కె. సి. సుబ్బారెడ్డి

పశ్చిమ కృష్ణా

బెజవాడ (తా)—ఎ. రామగోవిందశర్మ; (ప)-దుగ్గిరాల సత్యనారాయణ; గన్నవరం (తా)—కె. జనార్దనరావు; నూజివీడు (తా)-ఎమ్. అంజయ్య; (ప)- కంగర సత్యనారాయణ; తిరువూరు (తా)—దిని పురుషోత్తమాచార్యులు; నందిగామ (తా)-కొడాలి అచ్యుతరామయ్య;

తూర్పు కృష్ణా

గుడివాడ (తా)-బి. నాగేశ్వరరావు; (ప)-వి. రామలింగం; కైకలూరు (తా)- కొజ వెంకటరత్నం; బందరు (తా)-కె. నరసయ్య; (ప)-ఎ. మధుసూదనరావు; దివి (తా) ఎమ్. రామదాసు.

పశ్చిమ గోదావరి

పోలవరం (తా)-రాంపల్లి అగ్నిహోత్రుడు; నర్సాపురం (తా)—ఎమ్. ఎల్. ఎన్. సుభద్రాచారి; (ప)-తోటపల్లి వెంకట్రామరెడ్డి, భీమవరం (తా)—కలిదిండి నారాయణరాజు; (ప)-గొత్తపల్లి చంద్రరావు; తాడేపల్లిగూడెం (తా)-కె సత్యనారాయణమూర్తి; తణుకు (తా)-కె. వెంకట నరసింహరాజు; కొవ్వూరు (తా)—కె. ఆంజనేయులు; ఏలూరు (తా)-జి. బలరామరాజు; (ప)-ములుకుట్ల పురుషోత్తం; చింతలపూడి (తా)-ఆకుల రామారావు; తణుకు (ప)- వి. అచ్యుత రామారావు; పెనుగొండ (ప)-కానుమల సుబ్బయ్య; అత్తిలి (ప)- ఎస్ సుబ్బరాజు; పాలకొల్లు (ప)— జి. జోగయ్యశర్మ.

తూర్పు గోదావరి

రాజమండ్రి (తా)—కొండపల్లి కన్నయ్య; (ప)-పి భీమలింగమూర్తి; పిఠాపురం (ప)—ఎర్. రామకృష్ణరావు; రామచంద్రపురం (తా)—ఆరంచ సుబ్బారావు; (ప)-దేవులపల్లి సూర్యనారాయణ; కాకినాడ (తా)-కె. యజ్ఞనారాయణ, (ప) డా॥ తిరువెంగళాచారి ముండపేట (ప)- జి. భాస్కరరావు, సామర్లకోట (ప) జమ్మి రాజారావు; పెద్దాపురం (తా) కస్తూరి వెంకటేశ్వర్లు, (ప) గోటేటి సూర్యనారాయణ, పిఠాపురం (తా)- పెనుబోతు సూర్యనారాయణ, (ప)-కె రాంబాబు, కొల్లాపోలు (ప)- వి. సత్యనారాయణ, తుని (తా) రావు సీతారామస్వామి (ప)-పోలిన వెంకటరావు, అమలాపురం (తా) డి. గోపీచందు, (ప) పుల్పా పోశయ్య- ముమ్మిడివరం (ప) ఎన్. గోవిందుడు, కొమరగిరి పట్నం- ఎమ్. విశ్వనాథం, రాజోలు (తా)- సందూరి నరసింహాచారి, కొత్తపేట (తా) జి. జనార్దనస్వామి, ఎల్లావరం (తా) ఎన్. వీరభద్రరావు, నూగూరు (తా)-డి వెంకట కృష్ణయ్య, భద్రాచలం (తా)- సి. వెంకటాద్రి, రంపచోడవరం (తా) ఎస్. కృష్ణమూర్తి.

దక్షిణ విశాఖ

అనకాపల్లి (తా) పి. అప్పారావు, (ప) మజ్జి పోతురాజునాయుడు భీమునిపట్నం (తా) వి. లక్ష్మణరావు, సర్వసిద్ధి (తా) కోట నారాయణదొర, భీమునిపట్నం (ప) రొంపిచెర్ల సింగరాచార్యులు ఎల్లమంచిలి (ప) ఇంద్రగంటి కామేశ్వరరావు విజయనగరం (తా) ఇల్లూరు నారాయణబాబు, (ప) పి. నరసింహరాజు, విశాఖపట్నం (తా) బాబులాల్ (ప) ఎస్. ఎల్. నరసయ్య గోలుగొండ (తా) కప్పగంతు సత్యనారాయణ శృంగవరపుకోట (తా) బండారు అప్పలనాయుడు, వీరవల్లి (తా) ఇ. సీతయ్యనాయుడు, నర్సిపట్నం (ప)-భోగరాజు సత్యనారాయణమూర్తి, గూడెం (తా)- ఎస్. అప్పారావు, జయపూర్ (తా)- సి. శంకర నారాయణ.

ఉత్తర విశాఖ

సూలూరు (తా)- నాగిరెడ్డి నారయ్యనాయుడు, (ప)-టి. అప్పయ్యనాయుడు, బొబ్బిలి (తా) పల్లి శివన్నాయుడు, (ప) జె. వి. సింగరాజు, పార్వతీపురం (తా) బి. ముసలయ్యనాయుడు, (ప)-సిద్ధి కృష్ణమూర్తి, పాలకొండ (తా)- సుస్కభానుమూర్తిరెడ్డి, (ప)-ముస్గ జగన్నాథనాయుడు, చీపురుపల్లి (తా)- కావలి నారాయణ, శ్రీకాకుళం (ప)- జి. వి. రమణమూర్తి, నర్సన్నపేట (ప)-పి. నుల్లికార్జునరావు, పాతపట్నం (తా)-ఎస్. వెంకటరావు, పాలకొల్లి (ప)-జోన్న దుర్యోధననాయుడు, సోంపేట (తా)-మాచెర్ల రాములు, (ప)-పండి రంగస్వామి, బూర్జువ (ప)- సిరిపురం గురుమూర్తి ఆచారి, ఇచ్ఛాపురం (ప)-పైలా సింహాద్రిరెడ్డి, బరంపురం (తా)-ఎం. వి. రమణాంధ్రు (ప)- గోటేటి లింగమూర్తి, ఛత్రపూర్ (తా)- జమ్ముల లక్ష్మణమూర్తి, (ప)-గాదె నారాయణమూర్తి, పర్లాకిమిడి (తా)-పోయిన అప్పలస్వామి, గుణుపురం (తా)-వారణాసి సుందరనారాయణ, రాయగడ- బొప్పా నాగభూషణం, పలాసా (ప)- జి. నారాయణ, పర్లాకిమిడి (తా)-యెన్ని పాపారావు.

అనంతపురం

మడకశిర (తా) జె. రామలింగయ్యసెట్టి, హిందూపురం (తా) సి. ఎ. అనంతకృష్ణయ్య, (ప) శివమ్మ, పెనుగొండ (తా) సిద్ధిరామప్ప, కదిరి (తా) పి. జి. కొండప్ప, ధర్మవరం (తా) వై. నారాయణశర్మ (ప) వై. నారాయణశర్మ, అనంతపురం (తా) బి. రామిరెడ్డి, (ప) కె. రామచంద్రయ్య తాడిపత్రి (తా) ఎం. ఎస్ అశ్వత్థయ్య. (ప) జి. నరసింహయ్య, గుత్తి (తా) కె. వి. రమణాచార్లు, గుంతకల్లు (ప) ఆర్. ఎస్. నాగేశ్వరరావు, ఉరవకొండ (తా)ఎ.రాయప్ప (ప)—పి. వెంకటేశ్వరచౌదరి; కళ్యాణదుర్గ (తా)—డి. పి. రామప్ప.

మద్రాస్ (ఆంధ్ర)

సర్కిల్ (1) సత్రసాల వెంకట్రాం; (2) వి. పున్నారావు; (3) పి. ఎస్ రెడ్డి; (4) సుబ్బయ్య చౌదరి; (5) జె సూర్యనారాయణ.

బళ్లారి (ఆంధ్ర)

ఆదోని [ప] ఎమ్. వి. రామప్ప; [తా] జె. సి. పాపయ్య; యెమ్మిగనూరు [ప] జె. సిద్దప్ప; కోసాగి [ప]—ఎమ్. రామకృష్ణరెడ్డి; రాయదుర్గ[తా]—ఎల్. సీతారామరెడ్డి; [ప] ఎమ్. అరులప్ప; అలూరు [తా] బి. శంకరరెడ్డి.

కాంగ్రెసు జులయి ఆఖరులో

మదరాసు, మే 9: కాంగ్రెసు పంచాయతీల ఎన్నికలు యీ నెలాఖరులోగా పూర్తి అయి, కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు జూను ఆఖరులోగా పూర్తి అయి జులయి ఆఖరున కాంగ్రెసు మహాసభ జరుగునని కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు ప్రకటించిరి.

ట్రిగ్వీలీ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వాతావరణాన్ని చవిచూడవలసే వస్తున్నది. ఈ పథంలో ఉండవలసిన కొంతమంది ప్రతినిధులు హాజరుకాకపోవటం, చాలా సంతాపకరం. గత కొలది సంవత్సరాలలోనూ, మనం సరియైన మార్గాన్ని అనుసరించి వున్నట్లయితే, ఈనాడు యీ దుస్థితి కలిగియుండేది కాదని నేను నమ్ముతున్నాను.

'మూర్పు యూరప్ రాజ్యాలవారు చాలామంది, అంతర్జాతీయ ఆరోగ్య సంఘంనుంచి వెళ్ళిపోయారు గత సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా వెళ్ళిపోయింది. వెనువెంటనే పోలెండు రష్యా యూక్రెయిన్, బల్గేరియా, రుమేనియాలు మానుకున్నయ్. అనంతరం అల్బేనియా తప్పుకున్నది. క్రిందటి మాసంలో జర్మోస్లావేకియా తప్పుకుంది. ఈ సంస్థ యే కార్యాన్నీ సాధించలేక పోయిందని, వట్టి ఆశీర్వచన వాక్యాలు మినహా తనకు ప్రధానకార్యమేమిటో తెలుసుకోలేకపోయిందనీ ఆదేశాలవారంటున్నారు.

'ఆసియా, ఆఫ్రికా మొదలైన వెనకబడిన దేశాలలో 1600 మిలియన్ల ప్రజలు దుర్భరమైన దారిద్ర్యంలో అటమటించుచున్నారు. ఇది ఐక్యరాజ్య సమితికి ఒక సవాలు. అక్కడ ప్రమాదకరమైన కల్లోలాలు చెలరేగకుండా వుండాలంటే, వారిస్థితి ముందు చక్కదిద్దాలి. ఈప్రజలు అనేక యుగాలుగా దుర్భరమైన పరిస్థితిని అనుభవించారు. ఇక ముందు అలా అనుభవించటానికి నిరాకరిస్తున్నారు.

'ప్రస్తుతం మనకువున్న ఈ అంతర్జాతీయసంస్థ, పూర్వంయే ప్రపంచసంస్థకూ లేనంత బలాన్ని కలిగివుంది. అంతేగాక, క్రమేపీ అనుభవాన్ని సంపాదించుకుని, ఎన్ని చిక్కులన్నా ముందుకు పోగలుగుతున్నాం. ఈసంస్థయొక్క బలం, కేవలం సభ్యదేశాలవల్ల లభించే సహకారం మీద ఆధారపడివుంటుంది! అన్నారు.

ట్రిగ్వీలీ, లేక్‌సక్సెస్ నుంచి బయలుదేరిన అనంతరం ట్రూమాన్, అట్లీలనూ, ఫ్రాన్సు అధ్యక్షుడు ఆరియాల్‌నూ కలుసుకుని రహస్య సంప్రదింపులు జరిపారు.

ట్రిగ్వీలీ ప్రసంగించిన అనంతరం, అంతర్జాతీయ ఆరోగ్య మహాసభ కెనేడియన్ డైరెక్టర్ జనరల్, డా॥ బ్రాక్‌చిసోల్మ్ ప్రసంగించుచూ:

"ప్రజల ఆరోగ్యరక్షణకు డబ్బులేదంటూ, ప్రభుత్వాలు కోటానుకోట్ల ద్రవ్యాన్ని ఆయుధాలక్రింద తగలెడుతూవుంటే, ప్రజలు ఆకలితోనూ, రోగబాధలతోనూ మ్రగ్గుతున్నంతకాలం, "శాంతి భద్రతలు" అనేవి పట్టి పీచ్చి వాసుడు అన్నారు.

మార్కాపురంవద్ద బస్సు ప్రమాదం

మార్కాపురం, మే 9: నిన్న సాయంత్రం ఇక్కడికి 11 మైళ్లదూరంలో తోకపల్లివద్ద బస్సుప్రమాదంజరిగింది. బస్సులో ఉన్న పలువురుగాయపడ్డారు. వినుకొండ బ్రాంచ్ మేనేజరు ఏజెంటు ఆర్. వెంకటేశ్వర్లు, త్రిపురాంతకం పోలీసు కాన్‌స్టేబిల్, బస్సు స్వీపువారి చెకింగు సూపర్వైజరూ—ముగ్గురూ మరణించారు. మరి ఇద్దరు ప్రయాణీకులకు తీవ్రగాయాలు తగిలి, అంగవైకల్యం సంభవించింది.

పడిపోయినబస్సులేవైతత్తీవ్రగాయాలు తగిలినవారిని ప్రాణాపాయంనుండి రక్షించారు. సబిన్‌స్పెక్టరు సుంకన్నగారు వెళ్లి గాయపడినవారిని తీసుకువచ్చి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. గాయపడిన డ్రైవరు, కండక్టరుకు ముందు చికిత్సచేసి తరవాత అరెస్టు చేశారు. మార్కాపురం, దోర్నాల్ సబిన్‌స్పెక్టర్ల సహాయంతో పోలీసు ఇన్సుపెక్టరుగారు శవములను నిక్కడకు తీసుకువచ్చి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

మద్యనిషేధ నిర్వహణము

అధికారుల సమాలోచనలు

మదరాసు, మే 9: నేడు మదరాసు ప్రధాని, మద్యనిషేధ మంత్రి సంజీవరెడ్డి ఆర్థిక మంత్రి గోపాలరెడ్డి ఐ. జి. ఎక్సైజు కమిషనర్లు సమావేశమై మద్యనిషేధ నిర్వహణను గురించి మంత్రివర్గ సుందిరములో చర్చలు జరిపిరి.

సవరణ

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

ఆంధ్ర పత్రిక 7-5-50 తేదీ 4-వ పేజీ మొదటికాలంలో ప్రచురింపబడిన పై ప్రకటనయందు, టెండర్లు తీసుకొనుతేది "20-5-50 సోమవారము" బదులు "22-5-50 సోమవారము" అని చదువుకొనవలెను.

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వ

ఆర్థిక, వారిశ్రమిక, వ్యాపార, విషయాలు

పాకిస్థాన్‌కు గుడ్డల ఎగుమతి లైసెన్సులు

ముందు దరఖాస్తులు పెట్టుకొన్న వారికి ముందుగానే లభ్యం

బొంబాయి, మే 8: ఇండో - పాకిస్థాన్ వాణిజ్య ఒప్పందాన్ననుసరించి పాకిస్థానుకు ఎగుమతి చేయవలసిన నూలు, గుడ్డల లైసెన్సులు ఎవరు ముందు దరఖాస్తులు పెట్టుకుంటే వారికే ఇవ్వటం జరుగుతుందని ఎగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ నేడు ప్రకటించాడు. ఇండో - పాకిస్థాన్ ఒప్పందం కింద నాజాకు, అతి నాజాకు రకాల నూలుగుడ్డలు 45 వేల బేళ్లు, వలస్థె, ఆంతకు పైన నంబరు నూలు 5 వేల బేళ్లు ఎగుమతి కావలసి వున్నది.

వ్యాపారులు కేవల సాముల్లిల్లింపు పద్ధతి ననుసరించి, మొదట తాత్కాలిక లైసెన్సులు ఇచ్చిన 15 రోజులలోగా లెటర్స్ ఆఫ్ క్రెడిట్ ప్రవర్తించకపోతే ఆ తాత్కాలిక లైసెన్సులు రద్దు కాగలవని అతడు హెచ్చరించాడు.

ఆఫ్ఘన్ - పాకిస్థాన్‌లకు మార్చి ఎగుమతులు

సిమ్లా, మే 8: 1950 మార్చి నెలలో భారతదేశం పశ్చిమ పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లకు 46 లక్షల 47 వేలరూపాయల సరుకును భూమార్గాన ఎగుమతిచేసి 28 లక్షల 13 వేల రూపాయలను దిగుమతి చేసుకున్నది. 1950 జనవరిలో ఎగుమతి దిగుమతుల లేడా ఇండియాకు ప్రతికూలంగానున్నది. అది ఇప్పుడు అనుకూలంగా పరిణమించినది.

ఇండో - బ్రిటిష్ తేయాకు ఒప్పందం

న్యూఢిల్లీ, మే 8: కిందటి సం॥ ధరల కన్నా పౌను ఒకటికి 4 పెన్నీల ఎక్కువ ధరకు 27½ కోట్ల పౌన్ల తేయాకును బ్రిటన్ ఇండియా దగ్గర కొనటానికి అంగీకరిస్తూ ఉభయదేశాలు అంగీకారానికివచ్చినవని అధికారికంగా తెలియవచ్చినది. ఈ వెంత్తానికి పైనకూడా అనుకూలమైన బేరాలువస్తే బ్రిటన్ మరి 275 లక్షల పౌన్లను కొనటానికి ఈ ఒప్పందం అవకాశమిస్తుంది.

ఇండియాతో వ్యాపారానికి జపాన్—బ్రిటన్‌ల పోటీ

లండన్, మే 8: ఇండియాతో బ్రిటన్ చేస్తున్న ఎగుమతి వ్యాపారానికి జపాను, మొదలైన దేశాలవల్ల కలుగుతున్న పోటీ ప్రమాదాన్ని గురించి డ్రజిట్ పరిశ్రమల ఫెడరేషన్ సభ్యుడు మారిస్‌వాట్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరించాడు. ఆ పోటీనిచ్చే జీవితావసర వస్తువుల ఎగుమతిలోనే కాక యంత్ర సామగ్రుల ఎగుమతిలో కూడా వచ్చినదనీ, 1949 లో చివరి 8 నెలలలోనూ జపాన్ ఆ ప్రాంతానికి చేసిన ఎగుమతుల మొత్తం అంతకు కిందటి సం॥ చేసిన ఎగుమతుల మొత్తానికి మూడురెట్లు ఉన్నదని అతడు వెల్లడించాడు.

మారిస్‌వాట్ ఇటీవలనే ఇండియా, పాకిస్థాన్, బర్మాలలో 4 నెలలు గడిపి వచ్చాడు.

ఇండియాలో సాంకేతిక నిపుణులు లేనందువల్ల బ్రిటిష్ పరిశ్రమలు అక్కడి పరిశ్రమలకు తోడ్పడే అవకాశం ఉన్నదనీ, బ్రిటన్ తన సమస్యలను పరిష్కరించుకో గలిగితే, ఇండియాకు ఎక్కువ ఎగుమతులను చేసే అవకాశ మున్నదనీ అతడు అన్నాడు. అయితే ఇండియా యంత్ర సామగ్రులనే ఎక్కువగా కోరుతున్నది కనుక నిత్య జీవితావసర పదార్థాల కొనుగోలు తగ్గి పోగలదని కూడా అతడు సూచించాడు.

బ్రిటిష్ ఎగుమతి వ్యాపారానికి జపాన్ పోటీయేకాక ఇండియా, ఆస్ట్రేలియాల పోటీ కూడా ఎక్కువవు తున్నదని అతడు వెల్లడించాడు.

పాకిస్థాన్ రూపాయి విలువ మారవచ్చు

ద్రవ్య విధానాల్యా కరణం జరిగిన తరువాత ఇండో-పాకిస్థాన్ వ్యాపారం మందగించిన విషయమై వాట్ ప్రస్తావిస్తూ అంతర్జాతీయ ద్రవ్యనిధిలో పాకిస్థాన్ చేరినది. కనుక ద్రవ్యనిధి నిబంధన ననుసరించి తన రూపాయి విలువ మార్చుకోవచ్చునని అన్నాడు. (గ్లోబ్)

బొంబైలో పెన్సిలిన్‌కంట్రోలు

బొంబాయి, మే 8: రాష్ట్రంలో పెన్సిలిన్ మందు కొరతగా ఉన్నందువల్ల అది సక్రమంగా వినియోగమయ్యేలా చూసే నిమిత్తమూ, అక్రమ లాభాల వ్యాపారం జరక్కుండా నివారించే నిమిత్తమూ బొంబాయి ప్రభుత్వం నేడు పెన్సిలిన్ కంట్రోలు ఉత్తరువును జారీ చేసినది. దీని ననుసరించి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న దిగుమతి వ్యాపారస్తుల దగ్గరా, ఉత్పత్తిదారుల దగ్గరా ఉన్న పెన్సిలిన్ అంతటినీ స్తంభింపచేసే అధికార సంస్థ ద్వారా పంపిణీ చేయిస్తుంది. ఇది తక్షణం అమలు జరుగుతున్నది.

రాష్ట్రంలో ఉన్న దిగుమతి వారులందరూ మే 12వ తేదీ నాటికి తమ దగ్గరి నిలవలను ప్రభుత్వానికి తెలియజేయాలి. అక్కడ నుంచి ప్రతిసోమవారం తమ నిలవలను తెలియ జేయాలి.

బొంబై పట్టుపరిశ్రమ

బొంబాయి, మే 8: బొంబాయి రాష్ట్రంలో పట్టుపరిశ్రమ చాలక్లిష్టస్థితిలో ఉన్నట్లు బొంబై ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసినదని తెలుస్తున్నది. పట్టు మిల్లులు కొన్ని మూత పడినందు వల్ల మొత్తం కార్మికులలో అయిదో వంతుకు పని లేకుండా పోయినదని అధికార వర్గాలు నేడు వెల్లడించారు.

మిల్లుల మూసివేతకు ముఖ్యకారణం పట్టునూలు దొరక్కపోవటమే నట. రాష్ట్రావసరాలకు కావలసిన మాయపట్టును సప్లయి చేయటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలను తీసుకోవాలని బొంబై ప్రభుత్వం కోరినది. మాయపట్టునూలును జపాన్ మొదలైన సులభ లభ్యద్రవ్య చేలామణీ ప్రాంతాలే ఎక్కువగా సప్లయి చేస్తున్నవి.

సూరత్ వాంకార్ సహకారి సంఘ అధ్యక్షుడు పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ పట్టునూలు కరువై పోవటం వల్ల సూరత్‌లో చేతి మగ్గాలు, మర మగ్గాలు పూర్తిగా నిలిచి పోయినవని వెల్లడించాడు. పట్టునూలు లైసెన్సులను బొంబాయిలోని పెద్ద మిల్లులకు ఇచ్చి ప్రభుత్వం చిన్న పరిశ్రమల వాళ్లకు హాని కలిగించిందనీ, చిన్న మగ్గాలు పని చేయాలంటే అసలు ధరకు రెట్టింపు పెట్టి కొనుక్కోవలసి వస్తున్నదనీ ఆయన ఆరోపించాడు.

వెల్డింగ్ హోజ్‌ల దిగుమతి

న్యూఢిల్లీ, మే 8: వెల్డింగ్ హోజులు, న్యూమాటిక్ హోజులు, పికింగ్ స్టిక్కుల దిగుమతులను ఇంపోర్ట్ ఓపెన్ జనరల్ లైసెన్సు (16) నుండి తొలగిస్తూ భారత ప్రభుత్వం నేడు ప్రకటించినది. అయితే మే 22 తేదీనుండు ఓపెన్ కెత్తబడిన సరకులు మాత్రం ఓపెన్ జనరల్ లైసెన్సు (16) కిందనే దిగుమతి అయినట్లు పరిగణించబడుతుంది.

విద్యుచ్ఛక్తికి ప్రత్యేక కేంద్ర మంత్రి ఉండాలి

పాట్నా, మే 8: విద్యుచ్ఛక్తి, బహుళ కపదార్థాలకు సంబంధించిన వివిధ విషయాలపై దను సంపూర్ణాధికారాలను ఇచ్చి కేంద్రప్రభుత్వం ఒక ప్రత్యేక మంత్రికింద ఒక శాఖను నెలకొల్పాలని కోరుతూ బీహార్ వాణిజ్యసంఘం నేడు తీర్మానించింది.

పారిశ్రామికులకూ, పెట్టుబడిదారులకూ కొత్తగా ఏర్పడ్డ ప్లానింగ్ కమిషన్‌వల్ల ప్రోత్సాహం లభించాలన్న ఆశను ఆపంథ వెల్లడించింది.

పరిశ్రమల బిల్లుకు వాణిజ్య వర్గాల విముఖత

అహమ్మదాబాద్, మే 8: పరిశ్రమల బిల్లులో కేంద్ర ప్రభుత్వానికి "ఆత్యధికమైన అధికారాలు" ఇవ్వబడినవనీ, ఈ అధికారాల వల్ల పరిశ్రమలు చాలావరకు దెబ్బతిని దేశఆర్థిక పరిస్థితి క్షీణించగలదనీ గుజరాత్ వాణిజ్య మండలి భారత ప్రభుత్వ పరిశ్రమల, సప్లయిశాఖకు ఒక నివేదికను సమర్పిస్తూ హెచ్చరించినది.

"కేంద్ర ప్రభుత్వ ఉత్తరువుల వివాదాస్పదాలు, విచారణ సంఘాలూ అవసరమైనంతగా అవకాశం ఇవ్వలేదు. ప్రభుత్వోద్యోగులకు పరిపాలనాధికారాలు ఇచ్చినప్పుడు అవి దుర్వినియోగమయే అవకాశం ఉన్నది కనుక అందులకు కూడా అవకాశం ఉంచటం అవసరం: ఇటువంటి నిరంకుశ శాసనాధికారాలను ప్రభుత్వానికి ఇవ్వటం వల్ల పారిశ్రామికులకు ఉత్సాహం వచ్చిపోయి పరిశ్రమం తిరస్కారి పోగలవు" అని ఆ సంస్థ హెచ్చరించింది.

చేనేత పరిశ్రమకై కొన్ని రకాల గుడ్డ కేటాయింపు

ప్రత్యేకిస్తూ భారత ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, మే 8: చేనేత పరిశ్రమకై కొన్ని రకాల వస్త్రాల తయారీని ప్రత్యేకించే ఏర్పాటు జూలై ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుందని టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటించాడు. ఈ ఏర్పాటు తాత్కాలికమైనదనీ, ఇది 6 నెలం వరకూ పరిశీలించబడుతుందనీ అతడు ప్రకటించాడు.

"టెక్స్‌టైల్ ఎడ్వయిజరీ కమిటీ సమావేశము, కేంద్రరాష్ట్ర సప్లయి మంత్రుల సమావేశము పూర్తిఅయిన తరువాత ప్రస్తుతం ఉన్న సుస్థితినుంచి చేనేత పరిశ్రమను ఉద్ధరించే నిమిత్తం కొన్నిరకాల ఉత్పత్తిని దానికై ప్రత్యేకించటానికి నిశ్చయించినట్లు భారతప్రభుత్వం ప్రకటించి ఉన్నది. దాని ననుసరించి ఈ కింది రకాల గుడ్డలను జూన్ 1 వ తేదీ నుంచి ఉత్పత్తి చేయరాదని టెక్స్‌టైల్ కమిషనర్ మిల్లు లన్నిటికి ఉత్తరువు చేశాడు.

పావు అంగుళానికి పైబడి ఉండే ధోవతులు, జరీ, మూగా, మాయపట్టు అంచులు గల ధోవతులు గళ్ళలుంగీలు, గామంచాలు, దుప్పట్లు (ఛద్దర్లు), తెరలు, టేబుల్ క్లాతులు, పక్క దుప్పట్లు జాకెట్ మెటీరియల్ గుడ్డలు గాయాలకు కట్లు కట్టే గుడ్డలు, నాప్కిన్‌లు, డస్టర్‌గుడ్డలు, రంగుల, గళ్ళ చీరలు, గళ్ళనేత తువ్వాళ్లు.

దిగుమతి సరుకులపై సుంకం తగ్గింపు

హైద్రాబాద్ ప్రభుత్వ ప్రకటన

హైద్రాబాద్, మే 7: హైద్రాబాద్ సంస్థానంలోకి దిగుమతి చేయబడు సరుకులన్నిటి పైనా ప్రస్తుతమున్న సుంకం ప్రమాణంలో 20% తగ్గిస్తూ ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది. ఆహార పదార్థాల దిగుమతి విషయంలో సుంకం ప్రమాణంలో యింకా 20% తగ్గించటానికి ప్రభుత్వం నిర్ణయించింది. సాధ్యమైనంత త్వరలో యిదివరకటి నుండి ఉంటున్న కష్టమ్సు సుంకాలను రద్దుచేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పైచర్య గైకొన్నది.

లాయకాలీ మంత్రివర్గం కేసు విచారణ వాయిదా

హైద్రాబాద్, మే 8: లాయకాలీ మంత్రివర్గ సభ్యులకేసు విచారణ మే 22 కి వాయిదా వెయ్యబడింది. విచారణ సంఘం వారి ఉత్తరువు ప్రకారం, ఛార్జీ పత్రం ప్రతులు ముద్దాయిలకు పంపబడుతున్నది.

ఆర్. వి. స్వామినాథనుగారు

ఆర్. వి. స్వామినాథనుగారు మదరాసుశాసన సభ్యులు స్టాకు హోములో జరుగు అంతర్జాతీయ వ్యవసాయ సభకు భారతీయ ప్రతినిధులలో నొకరుగా వెడలుచున్నారు. వీరు 7 తే. ఉ. బాంబాయిమీదుగా విమానంలో వెడలిరి.

మదరాసు ధరలు

మదరాసు, మే 9:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్యుటాక్సుతో సహా రు. 77-11-0 పెట్లా బంగారు తులం 121-0-0 మూసబంగారు 119-10-0 నీమవెండి తులం 100 కి (రొడి) 191-0-0 జండి తులం 1-కి 2.0-0.

వేరుసెనగ. (రేట్ పా 1-కి ఎక్స్ కోస్టాగిడ్డంగులు) ఖుసీన్ (సీల్డుటాప్సుతో పాటు) బస్తారు రు. 192-8-0 194-8-0 వేరుసెనగనూనె ఎక్సు మిల్లర్ (ఏవరేజి) టిలో 2% యఫ్. యఫ్. ఎ. రు. 391-8-0 కొబ్బరినూనె (37 పౌన్లు గల డబ్బా) ఒకటికి కొచ్చిన్ క్విలాన్. రు. 36-8-9

ఆముదం

కాండి 500 పౌనులుంగలది రు. 285-0-0

పంచదార

"గారీ"	(2 అందరు)	91-8-2
"లారియా"	(2 అందరు)	92-2-6
"వ్యారీ"	(2 అందరు)	89-7-5

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 8:

మే	82.57/82.59
జూలై	82.72/82 74
అక్టోబర్	81 46/81 45
డిసెంబరు	81.35/81.35
మార్చి	81.41/81.41
మే	81.40/81.40
జూలై	81.14/81.15
అక్టోబర్	29.84 29 84

బ్రెజిల్ హోజరు	33.42
అక్టోబర్ (గరిష్ఠధర)	31.66
(కనిష్ఠధర)	31 44

జూలై వాయిదా ధరలు

ఓపెనింగ్ ధర	31 56
ముగింపు	31 46

రేడియో

మే 10 బుధవారం

విజయవాడ

ఉ॥ 7-0 వా॥ 7-15 కందికుప్ప రామారావు వీణ 8-15 ఫిడేలు. వేణువు నిలయ విద్వాంసులు. 8-30 నేతి శ్రీరామశర్మ 1-0 నాగస్వరం రికార్డులు. 1-50 వా. 2-0 ఫిడేలు నిలయవిద్వాంసుడు. 2-15 హిందీపాఠాలు 4-0 గానసుధ రికార్డులు. 5-30 నేతి శ్రీరామశర్మ. 6-10 స్థానిక ప్రకటనలు వగైరా. 6-20 గీతిమంజరి రికార్డులు. 6-30 గ్రామస్థులకార్యక్రమం. 7-0 వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 చిత్రవాణి రికార్డులు. 7-45 గ్రామపంచాయతీలు ప్రసంగం. 8-0 శబరి, నాటిక, చింతాదీక్షితులు. 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8-30 కల్పలత రికార్డులు. 9-15 గానసుధ రికార్డులు. 9-30 కందికుప్ప రామారావు వీణ.

మద్రాసు (ఎ)

7 స్వాగతము 7-30 కె. గోపాలకృష్ణన్ 8-15 టాకీ రికార్డులు 8-30 'బి' వలె 12-30 సి. ఎ. సీతానారాయణన్ 1 'బి' వలె 1.50 టాకీ గీతాలు 2-10 'బి' వలె 2-30 'బి' వలె 4 'బి' వలె 5-30 ఎస్. కె. దొరస్వామిపిళ్లై 6-20 శారదా శంకర్ 7 క్లాసికల్: నిలయ విద్వాంసుడు 7-45 'బి' వలె 8-15 రాగం, తానం, పల్లవి: బెంబై వైద్యనాథయ్యర్ 9-30 'బి' వలె.

మద్రాసు (బి)

7 వార్తలు 7-15 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (కి) 7-45 ఏ వలె, 8.30 ఎస్. నటరాజన్ ఫిడేలు 12-30 'ఏ' వలె 1-0 మహిళామండలి కార్యక్రమం 1-40 ఫిల్ము రికార్డులు 1-50 వార్తలు 2-0 దిల్లీబాలనిలయ విద్వాంసుడు 2-15 హిందీ పాఠాలు 2-30 టి. ఎస్. కోమలవల్లి వీణ 4-0 ఇ. హరిహరన్, 5-30 'ఎ' వలె 6-20 రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 వార్తలు 7-15 ధర్మసారము కేవలజ్ఞానము. ప్రసంగం 7-45 రికార్డులు 8-15 'ఏ' వలె 9-45 ఆర్. కె. శ్రీకాంతన్ 10-0 ఫిల్ము పాటలు.

హైదరాబాదు

7-0 వార్తలు 7-15 కె. శంకరశాస్త్రి 7-40 హిందీ పాఠాలు 8-30 నన్ను బాబు కువ్వార్ 9-15 జీనత్ బీగం 12-30 ఫిల్ము పాటలు 1-0 'అనురాగం' (కి) 1-40 'విరాగం' (కి) 1-50 వార్తలు 5.0 జీనత్ బీగం 5-15 నన్ను బాబుకువ్వార్ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 జీనత్ బీగం 6-30 గ్రామసీమ 7-0 వార్తలు 7-15 గ్రామసీమ 8-30 కె. శంకరశాస్త్రి 9-30 జీనత్ బీగం.

బొంబైస్టాక్ మార్కెట్

బొంబాయి, మే 8: నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సభ్యుడొకరు మరణించటం వల్ల మార్కెట్ మూసివేయబడినది. అనధికారులావాదేవీల ధరలు ఈ కింది విధంగా ఉన్నవి.

తాతా (డిఫర్డ్) 1722-8-0; ఇండియన్ బరన్ 30-12-0;

వెండి, బంగారు

వాయిదావెండి 186-1-0 రెడీ వెండి 189-1-0; వాయిదా బంగారం 118-9-0; రెడీ బంగారం 119-4-0.

నూనెగింజలు

వేరుశనగ 216-4-0; అవిసె 37-3-0; ఆముదాలు 27-12-0.

కలకత్తా మార్కెట్

కలకత్తా, మే 8: నేడు కలకత్తా స్టాక్ మార్కెట్ ధరలీ కింది విధంగా ఉన్నవి.

కోల్స్:—ఎమాల్గమేటెడ్ 30 బెంగాల్ 525 బరాకార్ 14-8-0 ఓపియంటల్ 15-12-0.

జూట్స్:—ఇండో ఇండియా 128 బాలీ 232 బెల్విడీర్ 267 బారనగర్ 234 చాంప్‌దాని 184 హవారా 30-9-0 కినిసన్ 205, నడియా 72-8-0.

టీ:—బనార్‌హాట్ 335, భట్కోనా 28, బీర్పారా 175, హసిమారా 43-4-0.

డిక్సన్‌తో లియాకతాలీ చర్చ

న్యూయార్క్, మే 8: కాశ్మీర్ మధ్యవర్తిగా ఐక్యరాజ్య సమితి నియమించిన సర్ ఓవన్ డిక్సన్ ఈ వేళ పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాకత్ అలీఖాన్‌ను లేక్‌సక్సెస్‌లో కలుసుకున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి లేక్‌సక్సెస్‌కు జల్లివస్తను ఈ సంఘటన జరిగింది.

మిగిలిన ఐక్యరాజ్య సమితి ఉద్యోగస్థులుకూడా లియాకతాలీఖాన్‌ను సందర్శించారు. డిక్సన్ లియాకతాలీఖాన్‌ను సందర్శించడం మర్యాదార్థమేనట.

సర్ ఓవన్ డిక్సన్ ఇండియా - పాకిస్థాన్ ప్రయాణం ఆలస్యం అయింది. ఈ వారాంతం తిరవాతకూడా ఆయన ప్రయాణముజరుగుతుందని చెప్పడానికి వీలులేదట.

రావి అమ్మయ్య లొంగుబాటు

తెనాలికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు

తెనాలి, మే 8: తెనాలి కమ్యూనిస్టు రావి అమ్మయ్య నేడు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారి ఎదుటకు వచ్చి లొంగిపోయాడు. ఆ సమయంలో మంతెన వెంకటరాజు, ఆలపాటి వెంకటరామయ్య (సం. జి. కాం. అధ్యక్షుడు) రావి సత్యనారాయణ (తెనాలి తా. కాం. అధ్యక్షుడు) కోగంటి వెంకటరామయ్య (జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి) గార్లు కూడా అక్కడ వున్నారు. (స్వ. వి.)

హైద్రాబాద్ పౌర స్వత్వ సంఘం

శ్రీ ఖండే అధ్యక్షులుగా

తాత్కాలిక సమితి స్థాపన

హైద్రాబాద్, మే 7: హైద్రాబాద్ పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణకు గాను నేడు యిక్కడ పౌరస్వత్వ సంఘం మొకటి స్థాపించబడింది. దీనికి ప్రసిద్ధ కార్మికనాయకుడు ఎన్. ఎం. జోషి ప్రారంభోత్సవం జరిపాడు. ఈ సందర్భమున జరిగినసభలో పౌర స్వత్వములను గురించి, మిస్ మనిబెన్ కారా, కర్నిక్, శ్రీ కిషన్ మున్నగువారు ప్రసంగించారు.

డి. వి. శ్రీ ఖండే అధ్యక్షులుగా హైద్రాబాద్ పౌరస్వత్వ సంఘ తాత్కాలిక సమితి ఒకటి ఏర్పాటు చెయ్యబడినది. ఇందులో సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు డి. జి. బిందూ, ఎస్. కె. వైశంపాయన్, హైద్రాబాద్ నిమ్నజాతి సమాఖ్య అధ్యక్షుడు జె. హెచ్. సుబ్బయ్య మున్నగువారున్నారు.

ఉద్యోగవార్తలు

మదరాసు, మే 9: సివిల్ సర్వీసు ఎగ్జిక్యూటివ్‌బ్రాంచికి నేరుగతీసుకొనబడిన శ్రీయల్. మాలకొండయ్య, బి. నాగేశ్వరరావు, యస్. రాఘవ, టి. ఆర్. వెంకట్రామన్ వరుసగ తంజావూరు, నార్తు ఆర్కాటు, దక్షిణఆర్కాటు, కడపజిల్లాలలో శిక్షణపొంద నియమింపబడిరి.

శ్రీ ఆర్. శేషగిరి అనంతపురం లోను, జె. సి. దాస్ బెల్లారీలోను, డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరుగ మారుచున్న కె. గోపాలస్థానే సి. జే. ప్రాన్సిస్ మలబార్ లోను జిల్లాప్రొహిబిషన్ ఆఫీసర్లుగ నియమింపబడిరి.

ప్రభుత్వశిల్పసలహాదారుడు శ్రీ యం. జి. దేశాయిపు మే 11 నుండి జూన్ 24 వరకు శెలవుఇచ్చిరి వీరిపనినికూడ శ్రీ ఎస్. ఇ. జంబులింగ నాయగర్ చూచెదరు.

పూండి ఇరిగేషన్ రీహబిలిటేషన్ అసిస్టెంటు రీహబ్ ఆఫీసరు శ్రీ జె. విశ్వేశ్వరరావుకు మే 10 నుండి జూన్ 9 వరకు శెలవొసగిరి. అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె వెంకటచలం అసిస్టెంటు రీహబ్ ఆఫీసరుగ పని చేయుదురు.

శ్రీ పి. యస్. విశ్వనాథ అయ్యర్ ఐ. సి. యస్. శెలవు అనంతరం శ్రీ ఆర్. యం. సుందరంకు బదులు డెవలప్‌మెంటు డిపార్టుమెంటు కార్యదర్శిగ పని చేయుదురు. శ్రీ ఆర్. ఎం. సుందరం, శ్రీ కాంతిరాజు స్థానే వ్యవసాయ డైరెక్టరుగ నియమింపబడిరి.

విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు సయ్యద్ సుహబూబ్‌కు 3 నెలలు శెలవొసంగిరి.

డిప్యూటీ కలెక్టరు సలాహుద్దీన్‌కు 2 నెలలు అదనముగ శెలవు మంజూరుచేసిరి.

శ్రీ కె. ఎ. కన్నయ్యనాయుడు స్థానే బళ్ళారిజిల్లా తహశీల్దార్ శ్రీ ఎ. పల్లన్న తాత్కాలికముగ తుంగభద్ర ప్రాజెక్టు లాండ్ ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగ నియమింపబడిరి. కన్నయ్యనాయుడుగారు శెలవు నుండి రాగానే ఎవరి స్థానములలో వారు చేరెదరు.

రెవిన్యూశాఖ అసిస్టెంటు కార్యదర్శి శ్రీ యల్. యస్. రంగశాయికి ఒక నెల శెలవొసగిరి.

డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. సుందర రాజన్ ప్రత్యేక శిక్షణ అనంతరము జమీందారీ రద్దుచట్టము క్రింద విశాఖపట్నం జిల్లా శ్రీకాకుళములో సెటిల్‌మెంటు ఆఫీసరుగ నియమించబడిరి.

ఇంజనీరింగ్ విద్యార్థుల అప్రెంటిస్ తరగతులు

మదరాసు, మే 8: ఇంజనీరింగ్ కళాశాలవిద్యార్థులు పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటునిర్మాణ పరిశోధన శాఖలోను కర్మాగారములలోనూ శెలవులలో పనిని నేర్చుకొను ప్రణాళికను ప్రభుత్వము కొన్నిమరమతులను లోబకి మంజూరు చేసినది.

ఎంతమంది విద్యార్థులు తీసుకొనునది కర్మాగారము, పరిశోధన కేంద్రము, ఇతర వర్క్స్‌లకు ఎంపికచేసిన ఉద్యోగులు నిర్ణయించగలరు. ఇట్లు నేర్చుకొను విద్యార్థులకు పనినేర్చుకొను కాలమునకు ము జీతములుగాని, అలవెంసులుగాని ఇవ్వరు.

అమ్మకము

గిడ్డంగి, నేల ఏరియా 4800 చ॥ అడుగులు సి. జి. ఐరన్ వాల్సు, ఆస్బెస్టాస్ సిమెంటుకప్పుతో స్ట్రక్చరల్ స్టీల్‌తో కట్టబడినది. కాకినాడ పోర్టు రైల్వేస్టేషనుకు 100 గజాల దూరములో వున్నది. వివరములకు: బాక్సు నెం. 5/677 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు.

వినాయకేశ్వర తైలం

ఇది మేహములు, నిద్రాక్షయ, విప్పత్తువ, శుక్ల నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును వీర్యపటుత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీకు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిడేపి. (నెల్లూరుజిల్లా)

రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: బళ్లారి.

బ్రాంచీలు:
మద్రాసు, ఆదోని, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, కడప, కర్నూలు, గుత్తి, పత్తికొండ, బళ్ళారి, రాయదుర్గ, తిమ్మనచర్ల.

ఫిక్సెడ్ డిపాజిట్లు యిపుడు దిగువ రేట్లకు తీసుకొనబడుచున్నవి:

3 నుండి 6 నెలలకు	సంవత్సరమునకు	3½%
7 నుండి 11 నెలలకు	,,	3¾%
12 నెలలకు	,,	4%
24 నెలలకు	,,	4¼%
3 నుండి 5 సంవత్సరములకు		4½%

కాల్, పార్టు నోటీసు డిపాజిట్లు గూడ అంగీకరింపబడును.

బళ్ళారి. 4-5-1950. } పి. వి. సుబ్బారావు, బి. ఏ., కార్యదర్శి.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

స్థాపితము — 1923.
హెడ్ఆఫీసు—మచిలీపట్నం.

సీజను డిపాజిట్లు

1. సీజను డిపాజిట్లు మూడు మాసములకు తీసికొనబడును.
2. నూరు రూపాయలకు తక్కువగాకుండా వందలలో ఎంత మొత్తమైననూ అంగీకరింపబడును.
3. సంవత్సరమునకు నూటికి రు. 2-12-0 చొప్పున వడ్డీ యివ్వబడును.
4. 1950 సం॥ ఆగస్టు 31-వ తేదీ తరువాత సీజను డిపాజిట్లు నిల్వ వుండరాదు.

వారణాసి కృష్ణమూర్తి,
ఎం.ఏ., బి.కాం., యల్.యల్.బి., సి.ఏ. ఇ.ఐ.బి.,
జనరల్ మేనేజరు.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్ మిక్‌శ్చర్

మరియు మాత్రలు

వాడుడు. ఐ. ఎం. ఎస్. డాక్టర్లచే శిఫార్సుచేయబడినది. కెమిస్టులవద్దను, సరుకు దుకాణములలోను దొరకును. సోల్ ఏజంట్లు:—

P. M. PATNI & CO: PRINCESS STREET, BOMBAY 5.
Tel: Add. Licature.

బల్లుఖానుడు పాలెంపై 120 మంది కమ్యూనిస్టుల దాడి

20 మందికి గాయాలు. ఆస్తి లూటీ, ధాన్యదహనం

బాపట్ల, మే 8: ఈ నెల 6వ తేదీ రాత్రి సుమారు రెండు గంటలవేళ కొంత మంది యూనిఫారములోను, కొంతమంది మామూలు దుస్తులతోను, తలగుడ్డలు చుట్టుకొని, నుదుటిపైన గుడ్డలు కట్టుకొని సుమారు 120 మంది కమ్యూనిస్టులు మూడు ముఠాలుగా బల్లుఖానుడుపాలెం ప్రవేశించారు. గస్తీకాస్తున్న గ్రామరక్షణ దళాలపైబడి హఠాత్తుగా వెనుక ముందు చూడకుండా చిక్కిన వారిని చిక్కినట్లు గడ్డలతో పొడిచి కర్రలతో కొట్టి భయోత్పాతమును కల్పించారు.

ఈ హఠాత్సంఘటనకు భయపడిన గ్రామప్రజలు దిక్కుతెన్నూ తెలియని స్థితిలో పరుగెత్తారు. కమ్యూనిస్టులు వారి వెంటబడి దయాదాక్షిణ్యములు లేకుండా యెక్కడ వారిదక్కడ చావమోదారు. సుమారు యిరవైమంది పైగా దెబ్బలు తిన్నారు. దెబ్బలు తిన్నవారిలో - కవుల కోటారామయ్య గారొకరు. వారినికంఠమున గడ్డపైపుల బలముగ బరిసెపోటు పొడిచి, బరిశెలతోను, కర్రలతోను, తలకాయ చితుకగొట్టారు. పెద్ది వరదయ్యగారిని రొమ్ముపైన మూడుచోట్ల, వీపు క్రింది భాగమున మలుగులమీద రెండు చోట్లనూ బలముగా బరిశెలతో పొడిచి కరకమంతయు నలిగిపోవునట్లుగా కొట్టారు. గొట్టుముక్కల సుబ్బయ్యగారిని బరిశెతో ముఖముమీద పొడిచారు. ఒకకన్ను పూర్తిగా పూడిపోయి క్రేలాడినది. తలపైన వంటపైన యిష్టమొచ్చినట్లు కొట్టి హింసించారు. పూర్తి తిరుపతయ్యగారి నుండెపైన తలపైన బలముగ బరిసెపోట్లు పొడిచారు. వీరు నలుగురు చాలా ప్రమాదస్థితిలో ఉన్నారు. గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరుగాక షేకమస్తాన్, కొండ్రు నాగభూషణం, కారసాల ఆశీర్వాదం, పెద్ది నారయ్య, కొండ్రు అంకమ్మ, మందుల భుజంగరాయడు, మామిళ్ళపల్లి భూమయ్య, కొండ్రు పున్నయ్య, కోడూరు సత్యనారాయణ, వెంకటపెన్నింగ, ఆదిమూలం వెంకటనారాయణ, కవుల వీరయ్య, మొదలగు యిరవైమందిని బరిశెలతో పొడిచి కర్రలతో కొట్టారు. ఈ కిరాతక హత్యాకాండతో తృప్తినందక లూటీలకు ప్రారంభించారు. కొండ్రు నాగభూషణంగారియింటిలో జొరబడి వీరువా పగులగొట్టారు. 1200/- లు రొక్కము రు 1800/-లు విలువగలవస్తువుల అపహరించారు. పెద్ది వరదయ్యగారియింటిలో ప్రవేశించి వీరయ్యగారిభార్య శీతారామమ్మ మెడలోనున్న మంగళసూత్రమును త్రెంపుకొని ట్రంకుపెట్టె పగులగొట్టి రు 200/-లు అపహరించారు. పెద్ది సంగయ్యగారి యింటిలో ప్రవేశించి రు 80/- లు రొక్కం రు 100/-లు వస్త్రాలు కోటారి వీరాచారిగారియింటిలో మూడుజతుల చేవులకమ్మలు దోచుకొన్నారు. యింతటితో తృప్తినందక కవుల రోశయ్యగారి 200 బస్తాల పురిన్ని, కవుల శీతారామయ్యగారి 150 బస్తాల పురిన్ని కిరసనాయిల్ పోసి తగలబెట్టారు.

ఈ సంగతి 6వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు తెలిసి బాపట్లనుండి, బాపట్ల తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు పుల్లారెడ్డయ్య, తాలూకా కిసాన్ సమితి ప్రధాన కార్యదర్శి షేకు పాస్సాన్ సాహెబు, గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు శీలంజోసఫ్ గారు బయలుదేరి బల్లుఖానుడు పాలెం వెళ్ళారు. భయభ్రాంతులైన ప్రజలను పరామర్శించి వారికి ధైర్యమును పురిగొల్పి విషయములన్ని పూర్తిగా తెలుసుకున్నారు. దెబ్బలకు గురియైనవారిలో కొందరు, దాడికెక్కిన కమ్యూనిస్టులలో కొందరిని గుర్తించామంటూ యిప్పటికి సుమారు మూడుమాసముల నుండి అజ్ఞాతములో నున్న ఆ గ్రామవాస్తవ్యులు లయిన నాగుబోయిన సాంబయ్య, బంకి వంకటేశ్వర్లు ముక్తినూతలపాటి లక్ష్మీనారాయణ, యండూరు నారాయణ, పెద్ది వెంకటరత్నం, షేకు షకీరు, పెరికలయేసోబు, జయరావు ఆనందం, దొప్పలపూడి ఆనందం, మత్తయి, మల్లెల సుబ్బడు, పుసలూరు పైమన, చెరుకూరు కోటయ్య, మురికిపూడి అక్కడు, ఉన్నారనియు పీరుగాక జూపూడి, నిమ్మగడ్డ వారిపాలెం, బల్లపాడు వాస్తవ్యులగుడా ఉన్నారని చెప్పారు.

సుమారు రెండు నెలలక్రిందట బల్లుఖానుడుపాలెం వాస్తవ్యులు కవుల శీతారామయ్య, కొండ్రు నాగభూషణం, పెద్ది వరదయ్య, మామిళ్ళపల్లి పెదరంగయ్య, చిన రంగయ్యగార్లను హత్య చేస్తానని కమ్యూనిస్టులు ఒక కరపత్రమును ప్రకటించారని, ఆ కరపత్రము పోలీసు సబ్ ఇన్ స్పెక్టరుగారికి గూడా అందినదనియు, అందుమీద సర్కిలు యిన్ స్పెక్టరు, సబ్ ఇన్ స్పెక్టరుగార్లు సుమారు 20 గ్రామముల క్రిందట ఆ గ్రామమునకువచ్చి పై వారలను జాగ్రత్తగా ఉండాలనినదగా హెచ్చరించారని గూడా తెలియవచ్చినది.

(బి. వి.)

ఆంధ్రరాష్ట్రములో ప్రథమమున స్థాపితమైన శ్రీ వయోజన విద్యాకేంద్ర సిబ్బంది. ప్రధానోపాధ్యాయిని కామరాజు వరలక్ష్మీదేవిగారు మధ్య కూర్చున్నారు.



శ్రీ వయోజన విద్యాకేంద్రం బజారు. సిబ్బంది, విద్యార్థినులు.

విశాఖపట్నం లేఖ :

విశాఖ జిల్లాలో నీటి సరఫరా, మురికినీటి పారుదల స్కీములు

ఏజెన్సీ ప్రాంతాల్లో ముఠాదారీ విధానపు రద్దు సమస్య

['ఆంధ్ర పత్రిక' విలేఖరి]

విశాఖపట్నం, మే 7: ఈ జిల్లాలో విశాఖపట్టణమూ, చోడవరమూ, సాలూరు ప్రజల మంచినీటి ఎద్దడి పిలయినంత శీఘ్రంగా తగ్గించుటకు మురికినీటి పారుదల ఏర్పాట్లు చేయుటకు, ప్రత్యేకముగా కే. సుబ్బారావు (ఇంజనీరు) గారిని ప్రభుత్వము నియమించింది. వీరు విశాఖపట్టణములో పని మొదలుపెట్టి నాలుగు మాసములైంది.

విశాఖపట్టణము నీటి సరఫరా పెంపొందించేందుకు రూ 3,38,300 విశాఖపట్టణములో డ్రైయి నేజీ స్కీముకు రూ. 3,66,000 ప్రభుత్వము మంజూరు చేసింది. విశాఖపట్టణములో ఐదు మైళ్ళ పొడుగున గొట్టాలు వేస్తే-పట్టణమునకు పుర పాలకసంఘము ఆధీనంలో వున్నంత మట్టుకూ విరివిగా నీటి సరఫరా జరుగుతుందట. కొనబడిన గొట్టములన్నీ వచ్చాయని-పని అతి చురుకుగా జరుగుతూందనీ స్కీము నిర్వహిస్తున్న ఇంజనీరుగారు చెప్పారు. ఈస్కీము పూర్తి కాగానే డ్రెయినీజ్ స్కీము మొదలు పెడతారు.

సాలూరు, చోడవరం, విశాఖపట్టణము మూడు స్కీముల పని-ఒకేసారి జరుగుతూంటుంది. వీలయినంత త్వరలో ఈ మూడు పట్టణములు సంపూర్ణంగా నీటిసరఫరా జరుగుతుందని సుబ్బారావుగారన్నారు.

ఏది ఏలాగున్నా ఈ జిల్లాలో సాలూరులో కష్టవ్యాధి విపరీతంగా ప్రబలిపోతోంది. అక్కడ సరియైన నీటి సరఫరా పూర్తిగా లేకపోవడం—కష్టవ్యాధి తగ్గుటకు కానీ, సాలూరు ప్రజల ఆరోగ్యస్థితి బాగుపడుటకు గాని జరగదు. చాలా సంవత్సరముల క్రిందనే ప్రభుత్వమువారు - సాలూరుకు 'ప్రాబ్లెమ్' నీటి సరఫరా స్కీము మంజూరు చేశారు. నిర్వహణము మాత్రము జరగలేదు. సాలూరు ఈ జిల్లా మొత్తములో ఏజెన్సీప్రాంతము లన్నిటికీ కేంద్రము. యుద్ధమునకు పూర్వము బొబ్బిలినుంచి సాలూరుకు రైలుమార్గముండేది. యుద్ధానంతరం తిరిగి ఈ రైలు మార్గం విస్తారమవుతున్నదికాని ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు, పంచాయతీబోర్డు సన్మాన ప్రతిమునకు జవాబులో రైలుమార్గం పునఃప్రతిష్ఠాపన విషయం పూర్తిగా కేంద్రప్రభుత్వము దేకాని, రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధంలేదని చెప్పారు. అయితే రాష్ట్ర ప్రభుత్వము గట్టిగా సిఫార్సుచేస్తే కేంద్రప్రభుత్వము తృణీకరించదనీ—ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కించిత్తూ శ్రద్ధ వహించటం లేదనీ-విజ్ఞులు అభిప్రాయపడుతూన్నారు.

ముఠాదారీ రద్దువిధానము

ఏజెన్సీ ప్రాంతములు జమీందారుల భుక్తము అయినవాడే ముఠాధారీ విధానము ఈ జిల్లాలో ఏర్పడినది. ఏజెన్సీ ప్రాంతపు భౌతిక పరిస్థితులు ప్రత్యేకములు, జనులున్నూ అనాగరికులు. అందువల్లను 1839 సంవత్సరములో చట్టముచేసి-ఏజెన్సీ ప్రాంతమునంతటినీ ప్రత్యేక పాలనలో ఆనాటి ప్రభుత్వము పెట్టింది.

ఈ ముఠాదారీ విధానమును రద్దుచేయడానికి ఎటువంటి ప్రత్యేకచట్టమూ చేయకుండా క్రమేణా ముఠాదారులులేకుండా చేయాలనే సంకల్పంతో మద్రాసురాష్ట్ర ప్రభుత్వం-చింతపల్లి తాలూకాలో-అంటే గూడెం ఏజన్సీలో-కాఫీలు ఏర్పడిన ముఠాలలో క్రొత్తగా ముఠాదారులను ఏర్పాటు చేయద్దని అధికారులకు ఉత్తరవులు అందజేశారు. గూడెం ఏజన్సీ చాలావరకూ ప్రభుత్వానిదే కనుక,-అధికారులు ప్రభుత్వ ఉత్తరవులను అమలులో పెడుతున్నారు. ముఠాదారులకిస్తలు వసూలుచేసి-ప్రభుత్వమునకు కట్టడమునకు బదులు, జిరాయితీ భూముల శిస్తు వసూలు విధానమును అమలులో పెడుతున్నారు. ఇలా కొంతకాలం జరిగితే కోర్టుచట్టములు లేకుండా-ముఠాదారీ విధానము పూర్తిగా పోతుందని ప్రభుత్వ ధైర్యము.

విశాఖజిల్లాలో మొత్తము 13,409 చదరపు మైళ్లు ఏజన్సీ ప్రాంతము. ఈ ప్రాంతములో నివసించే 5, 6 లక్షలజనమూ చాలా భాగము కోయలు, గోండులు, సవరలు, చెంచు వగైరా మన్యపు జాతులు. ఇక్కడ వ్యవసాయమునకు శాశ్వత స్థిరపాలు లేవు. కానీ ముఠాదారులకు పర్మాన్లు 1902 కు పూర్వము అమలులో వున్న సవరులనుంటి సవరులిచ్చి, వారి నుండి పేష్కషు వసూలు చేస్తున్నారు. ముఠాదారులు గిరిజనులద్దరుంచి శిస్తులు వసూలు చేసుకుంటారు.

ఈ భూభాగములో పరిసేకులను బట్టి "పోడు" వ్యవసాయము అమలులో వుంది. మన్యప్రాంతములో ఒకచోట తుప్పకొట్టి, రాళ్లు పెల్లగించి, గింజలు జల్లి కొన్ని ఏండ్లు పండించుకొని, దాని భూసారము పోగానే-ఆ తోటతో దాన్ని విడిచిపెట్టి-ఇంకో ప్రాంతము బాగు చేసుకొని పంటలు పండించుకోవటము అనుకూలయితే. పల్లపుభాగాలలోనున్ని "పెంటగట్టు" పద్ధతి లేదు.

ఈలా వ్యవసాయముచేసే భాగములకు కానీ, జమీందారులకు, ఏజన్సీ ప్రాంతములలో "పోడు" వ్యవసాయమునకు కానీ-పర్మా ఇంతవరకూ జరగలేదు. హద్దులులేవు. ఉజ్జాయింపుగా పరిమితి మామూలుని శిస్తు వసూలు చేస్తారు. "నాగలి" వ్యవసాయమునకు రూ. 5/- వంతున ముఠాదారులు ప్రస్తుతము కొండదొరల వద్దనుంచి వసూలు చేస్తున్నారు. "నాగలి" అంటే 5 ఎకరములని ఉజ్జాయింపు. అయితే 15, 20 ఎకరములు కూడా సాగుచేసి—"నాగలి"కి పన్ను కట్టుటము జరుగుతూంది. ఈలాగ సర్వే లేకుండానే — కేవలమూ మన్యప్రాంతమే అయిన జయపురం జమీందారీలో వసూలు సాలీనా 27 లక్షలు. వరకూవుంది. నిజంగా సర్వే జరిగితే జయపురం ఏజన్సీ - ప్రాంతముల ఆదాయము మూడురెట్లు పెరగవచ్చును.

జయపురం జమీకి చెందిన మాడుగుల సంస్థానములో మాత్రము కొన్నిప్రాంతములు 'వెల్లడి' పలె మారినవి.

రివాజున బట్టి కేలు తుప్పకొట్టి సాగు చేసుకొనే రైతులదే. కేల్వరము హక్కులు జమీందారులవి; ముఠాదారులవి; కుడివరం హక్కులు రైతులవి.

'పోడు' వ్యవసాయపద్ధతివలను కేలకు చాలా నష్టంవస్తూంది. శాస్త్రజ్ఞుల అంచనాల ప్రకారం ఈలా పోడు వ్యవసాయం జరగటంవల్ల చాలావరకు వానలు కురవటం మందగించిందనీ,-ఇదేమాదిరి - ఆటవీ ప్రాంతములలో చెట్లు పూర్తిగా కొట్టివేసి వ్యవసాయము క్రిందకుమారిస్తే పూర్తిగా వెల్లడి ప్రాంతములకు కూడా-వానలు మృగ్యమవుతాయనీ-కూడా శాస్త్రజ్ఞులు అంచనాలు వేశారు.

మద్రాసురాష్ట్రములో ముఠాదారులను రద్దుచేసే విషయంలో ఈ మధ్యను-ముఖ్యమంత్రి ఈజిల్లా ఏజన్సీ ప్రాంతములలో పర్యటనచేసేటప్పుడు, వారు ప్రశ్నలు వేసి జవాబులు తీసుకుని నిజపరిస్థితులు తెలుసుకుంటూన్న సందర్భములో—కొండదొరల ఆసంతృప్తి కొంతవరకు కాకతాళీయ న్యాయంగా వెల్లడి అయింది.

అరకూలోయలో-మన్యపు ప్రజకు సర్వే చేసి-భూములుఇచ్చి వాటిమీద శిస్తులు ప్రభుత్వమునకు కట్టేస్తూంది కొండదొరలు అరకూలోయలో ప్రభుత్వమునకు అవలంబించుతూన్న విధానము అట్టే లాభకరంగా లేదని-ముఖ్యమంత్రితో చెప్పారు. సర్వే చేసి-పరిహద్దులు ఏర్పరచి - వ్యవసాయం చేయించటమువల్లనూ, వారూ ఎక్కువ తక్కువలులేకుండా భూమిని సాగుచేసి పంటలు పండించుకోవడమూ, ఇదివరకు జమీందారుల ముఠాదారులక్రింద ఇష్టమొచ్చినంత భాగము పండించుకొని, తోచినంత శిస్తుకట్టడమూ అలవాటుపడి, ఇప్పుడు ఆదాయము తగ్గటమువల్ల ప్రభుత్వ విధానముపట్ల అసంతృప్తి ఏర్పడింది.

జమీందారులతోపాటు ముఠాదారులనుకూడా రద్దుచేస్తే, ఏజన్సీ ప్రాంతములు బాగుపడటమేకాకుండా ప్రభుత్వ ఆదాయము పెరుగుతుందని ప్రభుత్వము వారి అంచనా.

ముఠాదారీ విధానము రద్దు ఒకవిధంగా గూడెం ఏజన్సీలో అమలు జరుపుతున్నారు.—ఈ నెలలో, వచ్చే నెలలో-మాడుగుల జమీందారీని ప్రభుత్వము వశపరచుకుంటుంది. కనుక-మాడుగుల ఏజన్సీలోకూడా-ముఠాదారీ విధానము రద్దు అమలు జరుగుతుంది.

ముఠాదారులను రద్దు చేయటంవల్ల ప్రభుత్వమునకు ఉత్తరోత్తరా చాలా చిక్కులు కలుగుతాయని జయపురం దివానుగారూ, జమీందారు పెద్దలూ చెప్పారు. వీరి ఉద్దేశ్యము కొండదొరలంతా తిరుగుబాటు చేస్తారని. ఈ ఏజన్సీ ప్రాంతములు చాలావరకూ గుర్చేన్యములు. పూర్వ ప్రభుత్వములో "రంపపితూరీ" జరిగింది. దానికి కారణము ఏజన్సీదొరలు అనుభవిస్తూన్న హక్కులను బ్రిటిషు ప్రభుత్వము భుక్త పరుచుకోవటానికి ప్రయత్నించడమే. అల్లూరి సీతారామరాజు పితూరీ గోలుగొండ "గూడెం" ఏజన్సీలలోనే జరిగింది.

పితూరీలు జరిగితే వాటిని అణచివేయగల "బందోబస్తు" కానీ, పరిపాలనా విధానముగానీ - ఏజన్సీ ప్రాంతములో ప్రభుత్వమునకు లేవు. ప్రతి సంవత్సరమూ విశాఖజిల్లా రిజర్వు దళములను—ఒకసారి ఏజన్సీ ప్రాంతములకు తీసుకువెళ్లి-వారిని భయపెట్టటము మాత్రమే జరుగుతుంది. ముఠాదారీ విధానము రద్దు అమలు జరుపుటకుముందు - ఏజన్సీ ప్రాంతములలో రహదారులను పెంపొందించి - రక్షణకు సంపూర్ణ సిబ్బందిని ఏర్పాటుచేసి మరి ఈ విధానమును అమలుజరుపుట. ప్రభుత్వమునకూ, ప్రజలకు ఉత్తమము అని, ఏజన్సీ ప్రాంతి అధికారుల అభిప్రాయము.

వెల్లడి మైదానంలో ప్రజలంటే కొండదొరలకు అనుమానం - అపనమ్మకం, భయం. దీనికి నిదర్శనము కోరాపుట్టి కలెక్టరు జి. యస్. మిశ్రాగారు ఒక చిన్న విషయం చెప్పారు. ఈ నాటికి పరిగణనలోకి వచ్చిన ఏ మన్యప్రాంతములు కలపలు ఏర్పాటుచేయవు. దీనికి కారణము-జమీందారీ అధికారులు, ఇతరులు మన్యప్రక్కన వలపలు - వస్త్రవస్తువులు పిల్లలూ, డబ్బూ వసూలు చేసుకోవడం. రైతులను బాధించటమూ, ప్రజలస్వేచ్ఛ లేకుండా నిరోధించటం, వట్టి చాకిరీ చేయించుకోవటమువల్లను ఇప్పటికి కొండదొరలు తమవలపలు రహదారికి రెండు మూడు మైళ్లదూరాన్ని నిర్మించుకుంటూన్నారు. ఈ మధ్య ఒరిస్సా గవర్నరు - ఆదఫాలీగారు. మలకనగిరి తాలూకాలో - పొటురద్దవున్న 'ముండా' కొండదగ్గరకు వెళ్ళి - ఆ కొండ దొరలను మీకు రహదారుప్రక్కన - వలపలు ఏర్పాటుచేస్తాము రమ్మని, అంటే, ఆ కొండదొరలు నిరాకరించారని మిశ్రాగారు చెప్పారు. మలకనగిరి తాలూకాలో-పొత్తుగా బట్టలు కూడా కట్టుకొని - కొండజాతువాలరున్నారు.

వీరు తిరుగుబాటులు జరిపితే-వీరు కనపడ్డే శౌర్యమూ పితూరీలు అణచుటకు అయ్యేఖర్చు, ఖర్చూ ఇబ్బందికరం బ్రిటిషు ప్రభుత్వమునకు బాగా అనుభూతము.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు:

మాచ్‌ఖండ్ ప్రాజెక్టుపని - ప్రభుత్వమునకున్నంత త్వరగా జరుగకపోయినా-పీలయినంతత్వరగా జరుగుతూంది.

ప్రాజెక్టు పునాదులు పూర్తి అయినాయి. ఈ సందర్భములో 300 యూనిట్ల పని పూర్తిఅయిందని సూపరింటెండెంటు ఇంజనీరుగారు చెప్పారు. మాచ్‌ఖండ్ నదికి ఎగువన దిగువన "కాఫర్ డామ్సు" 600 అడుగులు నిర్మాణమైంది. ఈ నిర్మాణమువల్లను నదీగర్భములో సంవత్సరానికి ఎనిమిది, తొమ్మిది నెలలు పని పూర్తిగా జరుగుటకు అవకాశము ఏర్పడింది.

పూర్తిపథకము 1952 కు పూర్తి అవుతుందనీ, ఇంజనీర్లు అంచనా. మూడుభాగాలుగా-మూడు ప్రత్యేక డివిజనులక్రింద పని జరుగుతూంది-(1) విద్యుచ్ఛక్తి ఉత్పత్తి (2) సివిల్ క్యాంపులకు నీటి సరఫరా - (3) "ఫ్లూమ్‌ఛానల్, టన్నెల్"కు సంబంధించినది. ఇంతవరకూ మాచ్‌ఖండు దగ్గర 17 మైళ్లరోడ్డు వేశారు-తాత్కాలికంగా ఉద్యోగస్థులకూ-పనివాళ్ళకూ- ఇళ్లు నిర్మాణమైనాయి.

శాశ్వతగృహనిర్మాణము జరగలేదు. రెండు టన్నెల్‌లలోనూ, రెండవ టన్నెల్‌ను గాడు వైపులనుంచి యంత్రసహాయముతో దొలుస్తూన్నారు. 200అడుగులపైన పూర్తి అయింది. మొదట రోజుకు 12 అడుగుల కొద్దిపాన సొరంగం దొలవడం అవుతుందని అనుకున్నారుకాని, పని చాలా నెమ్మదిగా జరుగుతోంది. ఇంకా మొదటి సొరంగము దొలవటం మొదలుపెట్టాలి. "ఫ్లూమ్" చానలు పని ప్రారంభించారు. త్వరితంగానే జరుగుతూంది. రెండుసొరంగములూ 1952 కు పూర్తి అవుతాయని అంచనా.

ప్రథమదశలో 50 వేలకిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. రెండవ దశలో "జాతాపుట్" డాము నిర్మాణము జరుపుతూనే స్థానం మానివేసి ఎంటనే 'జాలాపుట్' డామ్ నిర్మాణముకూడా మొదలు పెడుతూన్నారు. డామ్‌లో నీటిని నింపుచేయటం (రిజర్వాయరు పని) జరుగుతుండగానే ఇంకోమూడు గొట్టాలు వేసి, అధికంగా ఇంకో 50 వేలకిలోవాట్లు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తారు.

ఇప్పటివరకూ మొత్తము ప్రాజెక్టు స్థానం 9 కోట్ల యాభయాయిలలో 8కోట్ల లక్షలు ఖర్చుచేశారు. పై విషయములు స్కీము నిర్మాణ బాధ్యత వహిస్తున్న సూపరింటెండెంటు ఇంజనీరుగారు చెప్పారు.

మాచ్‌ఖండ్ జలపాతము 39 సంవత్సరముల తరువాతను పూర్తిగా ఆగిపోతుందనీ, జలపాతము ప్రయోజనము తగ్గవాతి ఉండదనీ అంచనా జరిగింది. మొదట ఒక ఇంజనీరుగారు 15 సంవత్సరములకే - జలపాతము పోతుందని అంచనా వేశారు. ప్రస్తుతము వాడుకుకున్న లెక్కలూ, మాచ్‌ఖండ్‌నది గర్భములో ఎంతెంత ఇసుక చేరుకొంటున్నదీ, ఆయా ప్రాంతములలో జరుగుతూన్న 'పోడు' వ్యవసాయమునుబట్టి-ఈ అంచనాలు వేశారు.

ఆ ప్రాంతములో రెండు మూడు వందల ఏండ్లనుంచీ జరుగుతూన్న 'పోడు' వ్యవసాయమువలన-చాలావరకు కొండజాతులు అడవులను కొట్టివేశారు. దానివల్ల వానలు ఎక్కువగా కురవటం ఆగిపోయింది. తత్ఫలితంగా నదీ ప్రవాహం ఏటేటికీ తగ్గుతూంది. సమృద్ధిగా అడవులు వుంటే-సమృద్ధిగా వర్షపాత ముంటుంది. మాచ్‌ఖండ్‌నది నెల్లిరిసి ప్రవహిస్తుంది.

ఆ ప్రాంతములో "పోడు" వ్యవసాయము మానిపించి తోటలు వేయవలసిందని సూపరింటెండెంటు ఇంజనీరుగారు సిఫార్సులు కూడా ప్రభుత్వమునకు అందజేశారు.

పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి-కాంగ్రెసు సంఘముయొక్క కార్యనిర్వాహక వర్గము అధ్యక్షులయొక్క అనుమతులు లేకుండా చాలా విషయములలో కాంగ్రెస్ సంఘముపేరును ఉపయోగించుకొంటున్నారనే అరోపణను, పట్టణ రేవనింగ్ ఆఫీసరుకు పట్టణకాంగ్రెస్ కార్యదర్శి కొన్ని సిఫార్సులు చేస్తూ రాసిన లేఖనూ, ముఖ్యమంత్రికు మారస్వామి రాజాగారికి, కాంగ్రెస్ సంఘము తరపున ఎవరి అనుమతిలేకుండా- స్వాగతపత్రమును సమర్పించటమును, గర్హిస్తూ తొల్లూరు వీరభద్రరావుగారి అధ్యక్షతను పట్టణ కాంగ్రెస్ కార్యాగ్ర సభ్యులు సమావేశమై తీర్మానం చేశారు. నిజానికి ఎవరూ అనుకోకుండా-ఆ రోజున పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి - పట్టణ కాంగ్రెసు తరపున - ముఖ్యమంత్రికి స్వాగతపత్రము సమర్పించారు.

ఆ స్వాగతపత్రంలో చాలా హాస్యస్పదమైన విషయములు కాంగ్రెస్ కార్యదర్శి చేర్చినటమూ - ముఖ్యమంత్రి చాలా హాస్యాస్పదంగా జవాబు చెప్పటమూ - చాలామందికి నచ్చలేదు.

మరొకవిషయము. 1942 సంవత్సరములో కాంగ్రెస్ ఉద్యమము బాగుగా నడుస్తూన్నప్పుడు, ఆ సంవత్సరము దేశంలో విప్లవం రావటం,బ్రిటిషు ప్రభుత్వ కార్యక్రమమును - ప్రతిఘటించడం జరిగిందనీ, పేర్కొన్నారు.

రేవనింగ్ విషయంలో కాంగ్రెస్ కార్యదర్శిగారు 'న్యూసీకాంక్ష' హోటలుకు ఎక్కువలేమని ఇవ్వలేనని శిఫార్సు పంపారు.

అమ్మకము

త్రార్పు గోదావరి జిల్లా, కాకినాడ

పట్టణములో, కాలనీపైపు విలువగల ఆస్తి అమ్మబడును. పై అతిముఖ్యమైన నివాసపు బాగుతో, పెద్ద ఆఫీసు బిల్డింగు, మంచి స్థితిలో నున్న విశాలమగు తొమ్మిది గిడ్డంగులు, బోట్ జెట్టీలు, టరట్ లేబిలతో ప్రయివేట్ రైల్వే సైడింగు, వ్యాపారపు లేదా పారిశ్రామిక పు భవనములు నిర్మించుటకనువైన సుమారు 14 యకరముల కాళీ స్థలము వున్నవి. వివరములకు జిగువ అడ్రెసుకు వ్రాయండి. బాక్సు నం 5,616 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు

అమ్మకము

త్రార్పు గోదావరి జిల్లా కాకినాడ

పద్దస్టీం లాంచి, మొత్తము 22 టన్నులు నికరము 18 టన్నులు కాంపౌండ్ వర్టికల్ ఇంజను 75 హెచ్. పి., నిడివి 58 అ. 7 అంగుళములు, వెడల్పు 10 అంగుళములు, లోడ్ చేసినప్పుడు డ్రాఫ్టు 5 అ 8 అంగుళములు, 25 గురు ప్రయాణికులను మోయగల కెపాసిటి కలది. ఇతర వివరములకు : బాక్సు 5/647, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు 1.

సుధీర సుబ్బన్న దీక్షితకవి ప్రణీత

కాశీమజిలీకథలు

మొదటి నుండి 12 భాగములు కాదంబరి యన్ను, గౌతమీ మహాత్మ్యము నందలి భద్రాద్రి రామచరిత్రము పునర్ముద్రితములైనవి. ఒక్కొక్క భాగము రు 4/-
కాదంబరి రు 2/-
భద్రాద్రిరామచరిత్రము రు 1/-
మధిర శివరామకృష్ణశాస్త్రి, ఉలిచేట వీధి :: రాజమండ్రి



తన చర్మమును సుందరముగానుంచుకొనుటకు లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎందుకు ఎంచుకొనునో ఎస్. వరలక్ష్మి మరు చెప్పుచున్నది

ఆమె చెప్పుచున్నది: "మృదువుగానున్న నా చర్మమునకు చాల ఎక్కువ ప్రాముఖ్యతనిస్తాను. నాకు తెలిసిన సంరక్షణలలో సర్వశ్రేష్ఠమైన లక్స్ టాయ్‌లెట్ సబ్బుయొక్క మృదువైన సంరక్షణను ఎల్లప్పుడు దానికిస్తాను." సుందరమైన ఈ తార ఇంక ఇట్లు చెప్పుచున్నది: "లక్స్ టాయ్‌లెట్ సబ్బులోని పరిమళము నిజముగా ఆనందకరముగానున్నది."

తెల్లవైనటువంటియు, శుద్ధమైనటువంటియు, మనోహరమైన పరిమళముతో గూడినటువంటియునైన ఈ సబ్బుతో మీ చర్మమును సుందరముగాకూడ ఉంచండి!

LTS. 242-193 TL

సినీ మా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు

కావలెను

మా "మోహిని" బ్రాండ్ బీడీలకు ప్రదేశాలను సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు: కే. లాలెన్సు అండ్ కో., వీపీ మాన్యుఫాక్చరర్సు, తంజావూరు రోడ్డు, తిరుచునాపల్లి.

LEPROSY & LEUCODERMA

Acute or chronic - partial or all over the body, treated successfully by our saf world-wide reputed herbal home treatment in four weeks. Particulars on request. Please Correspond in English.

KAMALA WORKS, (A. P.)
Panchpota, Bengal.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

అది పెద్దది. వీలు గా వున్నది.

మనోహరమైన వాసన కలది.

పల్లిపొరవంటి బుగ్గలు కలిగించేంత పుష్కలంగా సురుగు వస్తుంది.

Basfa

Tearose
టీ రోజ్
టాయిలెట్ సబ్బు

బాంబే సోప్ ఫ్యాక్టరీ.
బాంబాయి.
స్థాపితము 1904.
ఏజంట్లు: జయ్ హింద్ ఎజన్సీస్,
2/9, బందరు వీధి, జి. టి. మద్రాసు.
NAS. 381

JEWEL FITTED WATCHES
FOR 2 WEEKS ONLY
AT LESS THAN HALF PRICES
EACH GTD. 10 YEARS

ALARM TIME PIECE

PRICE — 25/- 12/-
SUPERIOR — 32/- 16/8/-

5 JEWELS
NO, 108, CHROME CASE — 60/- 29/-
" ROLLED GOLD — 70/- 34/-

4 JEWELS
NO, 109, FLAT SHAPE — 28/- 13/-
" CENTRE SECOND — 32/- 18/-

4 JEWELS
NO. 110. SUPERIOR — 46/- 19/-
" ROLLED GOLD — 50/- 24/-
Postage extra. Free on order for any two Watches at a time.

H. DAVID & CO

Edited, Printed & Published by
[illegible] Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty St. Madras.

"హరిజనులు హిందూ మతం వీడరాదు"

మదరాసు, మే 8: హరిజనులు పనాతనులకు భయపడి హిందూమతము వీడుట పిరికితనమనునియు, అట్లు చేయరాదనియు, అసెంబ్లీ స్పీకరు శివమణ్యుగంపిళ్ళగారు, నిన్న సాయంకాలం చెటుపట్టు స్టేషనుదగ్గర మేజిస్ట్రీటు దాసపురం తెరచుచు నుడివిరి.

కొందరు హరిజననాయకులు హరిజనులను బౌద్ధమతంలో చేరమని హెచ్చరించుటను నిరసించుచు, 1875 లోనే ద. ఇ. హరిజన నాయకుడు చేసిన యిట్టి కృషి విఫలమయినదని చెప్పిరి. చన్నరాష్ట్ర ప్రభుత్వమే తొలుతటి హరిజనోద్ధరణకు మిగుల కృషి చేసెనియు, దేశంలో అరాచకం తెచ్చిపెట్టే పార్టీలకు హరిజనులు తోడ్పడరాదనియు హెచ్చరించిరి. సభాధ్యక్షత వహించిన సి. పెరుమాళస్వామి రెడ్డిగారు హరిజనులు యెక్కువగ కాంగ్రెసులో చేరాలని కోరిరి. ఇతరుల పాలములు స్థలములను హరిజనులు ఆక్రమించరాదనిరి.

వేలాయుధం, వేణుగోపాలు, ఎం. ఎం. రత్నస్వామి, డా॥ కరియుగాగ్లుపన్న శించిన పిమ్మట, కె. ఆర్. దాసుగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను. శ్రీమతి శాంతాబాయి నృత్యం జరిగెను.

"హరిజనులు చేరడం బౌద్ధమతానికే హానికరం"

మదరాసు అడ్వకేటు కె. సంజీవ కాసుతుగారు యిట్లు ప్రస్తుస్నారు:-

హరిజనులను బౌద్ధమతంలో చేర్చే ప్రయత్నం దేశారిష్టకరమయినది. డా॥ అంబేద్కరుగారికి స్వాభిలాష కావచ్చు వారయినను, సంఘంలో ప్రముఖులయినందున, చాలమంది అనుచరు లున్నవారయినందున యిట్టి నిర్ణయంగూర్చి బాగా ఆలోచించాలి. అస్పృశ్యత ప్రబలంగా నున్నపుడు యిట్టి చర్యకు కారణముండునేమో గాని, అట్టి అస్పృశ్యతా దోషం హిందూమతం నుండి తొలగించి, చట్టరీత్యా అస్పృశ్యత నేరంగా నిర్ణయించిన అంబేద్కరుగారే, యిట్లు హరిజనులను మతం మార్చుకొనగోరుట కవసరంలేదు.

అస్పృశ్యత, ఆర్థికదుస్థితి రెండే హరిజనులను యితర హిందువులనుండి వేరు చేయుచున్నవి. అందొకటి పోనేపోయింది. రెండోది, ప్రభుత్వాలు తలపెట్టిన అభ్యుదయ కార్యాలవలన త్వరలో పోగలదు.

గత నలుబదేండ్లనుండి హరిజనులతో సంబంధం గల్గియున్న నాకు, వారు ఎంత దైవభక్తిగల హిందువులో బాగా ఎరుగుదును. దక్షిణ ఇండియాలో ఆంధ్ర హరిజనులు ప్రత్యేక దేవాలయములు స్థాపించుకొనిరి. కాకా కలేల్కరు, డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ వాటినిమాచి, మెచ్చుకొని అర్చకుని నిరోధంలేక స్వయంగా అర్చించే దేవాలయాలందు తాముగూడ ప్రార్థనలు చేసిరి.

గుంపులు గుంపులుగ మతాంతరీకరణములు రాజకీయ వాసనతో కూడియుండును. అందువల్ల హిందువులకు హరిజనులకుగూడ హానికలుగును.

హిందువులు శ్రీరాముని, శ్రీ కృష్ణుని బుద్ధుని సరిసమానంగ పూజింతురు. హిందూ ఉచ్చనూలలో జెయిన, బౌద్ధశిక్షుమతములకు వ్యత్యాసం పాటించరు. కనుక యిపుడు హిందూమతమునుండి బౌద్ధమతమునకు పెక్కండ్రు మారినచో వెనకమతి వివాదాలు చెలరేగి బౌద్ధమతమును యీ దేశం అడుగంటించినట్లగును. కనుకనే మహాబోధి సంఘంవారు గూడ బుద్ధుని ధర్మసూత్రాలు ప్రచారం చేయుచున్నారే గాని, మతాంతరీకరణం ప్రోత్సహించలేదు. నిమ్నజాతి నాయకులు యిట్టి పొరబాటుచేసి రాజకీయ మతి విప్లవములు తెచ్చిపెట్టరని నమ్ముచున్నాను.

ఆంగ్లో ఇండియన్ స్కూళ్లలో హిందీ బోధన

సలహా సంఘ నిర్ణయం

మదరాసు, మే 8: ఆంగ్లో ఇండియన్ విద్యా సలహాసంఘము ఇవ్వాళ విద్యామంత్రిగదిలో సమావేశమై ఆంగ్లో ఇండియన్ పాఠశాలల్లో 4 నుండి 9 స్టాండర్డు (అనగా 1 వ ఫారము నుండి 6 వ ఫారముతో సమానము) వరకు నిర్బంధముగ హిందీ నేర్పవలెనని నిర్ణయించిరి.

శ్రీ బి. గోపాలరెడ్డిగారు

మదరాసు, మే 8: అర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి గారు 11 వ తేదీ గురువారం రాత్రి బయలుదేరి 12 తేదీన తిరుచిరాపల్లి, కట్టుపుత్తూరు 13 వ తేదీన తిరుచిరాపల్లిలో తమిళనాడు బస్సు ఆపరేటర్సు సమావేశము చూచుకొని 14 తేదీకి మదరాసు వచ్చెదరు.

ఉత్తరాలకు లేటుఫీ

నాగర్కోయిల్, మే 8: ఆదివారములు గుండ్రాయి ఆఫీసులందు బట్వాడాకాయి వేరుగ ఉత్తరాలకు లేటుఫీ 1 అణా స్టాంపు అంటించవలసియు, ఆర్. ఎం. ఎస్. రూలులో చేసినట్లో 1 అణా స్టాంపులనియు, పోస్టుమాస్టరు జనరలు గారు ప్రకటించిరి.

గ్రామవిశ్వవిద్యాలయ స్థాపన

మంత్రి మాధవ మీనన్ ప్రకటన

తిరుపతి మే 7: డా. ఎస్. రాధాకృష్ణన్ కమిటీవారి నివేదికలో సూచించబడినట్లు గ్రామ విశ్వవిద్యాలయములు స్థాపించుటకు కేంద్ర విద్యా సంఘం వారు కూడ ఒప్పుకొన్నారని, మద్రాస్ ప్రభుత్వంవారు కూడ అతి త్వరలో దానిని అమలు పరచుటకు చర్యలు తీసుకోవచ్చునని, మద్రాస్ విద్యాశాఖ మంత్రి కే. మాధవమీనన్ గారు ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పిరి. ప్రథమములో బేసిక్ విద్యానిధానము అమల్లో వుండు ప్రదేశములో ప్రారంభించ వచ్చునని సూచించిరి.

రాజాజి కేంద్రప్రభుత్వములో చేరుటకు సమ్మతించ వచ్చునని వచ్చిన వార్త చాల సంతోషకరమైనదని కూడ మంత్రి గారన్నారు. (స్వ. వి)

తిరుపతి దేవస్థానములో వృథా ఖర్చులు

తిరుపతి, మే 7: నిన్నటినుండి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి గర్భగుడిలో అర్చనాదికములు అయిన పిమ్మట అక్కడ చేరిన శ్రీ వైష్ణవుల సభలో తిరుపని దేవస్థానముయొక్క చిన్నస్వాములవారు పురస్కరిస్తు, దేవస్థానం కమిటీ అధ్యక్షులు, కమిషనర్ తదితర అధికారులు తాళ్ళపాకం అన్నమాచార్ల పుట్టినము త్యాగరాజపుత్సము మొదలైన వృథా ఖర్చులు చేస్తున్నారుగాని శ్రీ స్వామి వారికి విముఖులను, సంస్కరణకు ఏమియు ఖర్చుచేయడం లేదనీ ఎవరైన మంత్రులో వేరే పెద్దలో వస్తారంటే విశేష భోగములు చేస్తారుగాని, దేవుని పుట్టినములకు చేయమంటే మంజూరు చేయడము లేదనీ గనుక యీ విషయములను సేవార్థులు అధికార్లకు తెల్పి దేవుని పనులలో అధికార్లు శ్రద్ధవహించేటట్లు చేయవలెనని చెప్పిరి.

తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ సలహాసంఘమునకు డా॥ సి. కున్హన్ రాజాస్థానే మద్రాస్ ఆస్థానకవి కే. ఎస్. కృష్ణమూర్తి శాస్త్రిగారు సభ్యులుగ నియమింపబడిరి. (స్వ వి)

భారత రాజకీయ భాష - హిందీ

అల్లాడి కృష్ణస్వామి అయ్యంగారి ఉద్బోధ

మదరాసు, మే 8: "హిందీ భారత దేశ రాజకీయ భాష. అన్ని రాష్ట్రముల ఐక్యము చేయుటకు, విజ్ఞానం పెంపొందించుటకు తోడ్పడు భాష. మనపూర్వీకులు ఒక భాష యింకొకభాషకు పోటీగా ఎన్నడు చూడలేదు. ఇతర విజ్ఞానములు నేర్చుకొనుట తమ విజ్ఞానమునకు నష్టదాయకంగా నెంచలేదు. ఇంగ్లీషు భాష విజ్ఞానములందువలె యితరములతో సమ్మిళితమయ్యే శక్తి అలవరచుకోవాలి" అని శ్రీ అల్లాడి కృష్ణస్వామిగారు, త్యాగరాయనగరులో హిందీ కళామందిరంవారు యేర్పాటుచేసిన వైజ్ఞానిక వారోత్సవములకు అధ్యక్షతవహించి నుడివిరి.

మేయరు డా॥ చరియనుగారు ప్రారంభోపన్యాసము నొసంగిరి. కె. ఎ. నీలకంఠశాస్త్రిగారు, భారతీయ విజ్ఞానంగూర్చి ఉపన్యసించిరి. జై. జి. దొరస్వామిగారు స్వాగతోపన్యాసము నొసంగిరి.

రాజ్యాంగ పరిషత్తు సభవారు హిందీ భారతీయభాషగ నిర్ణయించిరనియు, ఇంగ్లీషుయొక్క స్థానమాక్రమించి, అంతర్జాతీయసభలందు హిందీ గుర్తింపబడుటకు యింకా కొన్నేండ్లు పట్టునుగాని, యీలోగా హిందీ యావద్భారత భాషగ చేయుటకు తను యత్నము చేయవలెనియు అల్లాడి కృష్ణస్వామయ్యగారు తెలిపిరి.

విదేశభాషను తమ రాజకీయభాషగ అంగీకరించినచో తమ జాతీయ విజ్ఞానము కుంటువడును. గావున హిందీ మన రాజకీయభాషగ నెంచబడినదని డా॥ చెరియనుగారు నుడివిరి.

"రహస్యం" పత్రికాధిపతి క్షమార్పణ

మదరాసు, మే 8: 'రహస్యం' అనే తెలుగు మాసపత్రిక అక్టోబరు సంచికలో రెండు అసభ్య వ్యాసములు ప్రకటించినందుకు కడప అసిస్టెంటు పబ్లిక్కాను మేజిస్ట్రేటు కోర్టులో అమలులోవున్న కేసు ప్రింటరు, పబ్లిషర్, వ్యాసకర్త క్షమార్పణ ఇచ్చినందున ఉపసంహరించుకోవడమైనది ప్రతివాది పత్రికాధిపతి ఉత్తర్వు వుత్తర్వు చేసెను.

ప్రభుత్వోద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సు

మ్యునిసిపల్ హద్దులు బయటవున్నా వర్తింపు

మదరాసు, మే 8: నగరములోగూ 50 వేల జనాభాకుమించిన కొన్ని మ్యునిసిపాలిటీలలోని ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న ఇంటిఅద్దె అలవెన్సు ఈ రింది ఆఫీసులవారికి కూడ వర్తింపచేయుచు ప్రభుత్వము వుత్తర్వు చేసినది:

మోటారు వెహికిల్స్ ఇన్‌స్పెక్టరు ఆఫీసు సెయింటు థామస్ మౌంటు, పైదాపేట, విల్లివక్కం, రేంజి స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫీసు, సెయింట్ థామస్ మౌంటు గవర్నమెంటు లోటస్ బిల్డింగ్ ఫాక్టరీ గ్రోండేటు, డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు ఆఫీసు గణపతి గ్రామం, కోయంబత్తూరు, ఆర్టర్ హోప్ కాలేజి టెక్నాలజీ కోయంబత్తూరు, వ్యవసాయకళాశాల, ఫారెస్టు ఇంజనీరు కోయంబత్తూరు. పనుమలై రిసీలింగుస్టేషనులో పని చేయుచున్న పాపనాశనం ఎలెక్ట్రిసిటీ సిస్టం సిబ్బంది, వెల్లూరు సబ్ డివిజనులో పని చేయుచున్న పెట్టూ ఎలెక్ట్రిసిటీ సిస్టం సిబ్బంది, చిత్తూరు కడపలోని కుక్కుట కేంద్రములు, జిల్లా వ్యవసాయోద్యోగి కార్యాలయం తిరుచినాపల్లి, గవర్నమెంటు పిచ్చిఆస్పత్రి కాలికట్, కాకినాడ, అనంతపురం ఇంజినీరింగు కళాశాల, శిస్తు తగ్గింపు ప్రత్యేకోద్యోగి కార్యాలయం సేలం, కాట్పాడి, కళ్ళకుటి చెరియూర్, పల్లవరం, త్రిరంగం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులు, హగరి వ్యవసాయ పరిశోధన కేంద్రము, రాజమండ్రి, తిరుచినాపల్లి, కడలూరు, వెల్లూరు, సేలం, సెంట్రలు జైళ్లు, ప్రసిడెన్సీ స్త్రీల బందిఖానా వెల్లూరు, దందులూరు (ఏలూరు) రహదార్ల సూపర్‌వైజరు ఆఫీసు, కర్నూలు మైదరు ఇరిగేషన్ ఓవరసీరు ఆఫీసు, కర్నూలు సెంట్రల్ లైబ్రేరియన్ ఆఫీసు.

స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా

1951 జనవరి వరకు

తిరువన్నామలై, మే 8: గోపాలరెడ్డి గారు, ఆర్థికమంత్రి, చన్నరాష్ట్రంలో మునిసిపలు సంఘాలకు జిల్లా బోర్డులకు ఎన్నికలు యీ యేడు అక్టోబరులో జరుగవనియు, 1951 జనవరివరకు వాయిదా పడినవనియు ప్రకటించిరి. వయోజన వోటరు జాబితాలు తయారుకావండుచే యీ ఆలస్యానికి కారణమునిరి. తిరువన్నామలై మునిసిపలు సంఘంవారొసంగిన సన్మానపత్రమునకు జవాబు చెపుతూ వీరీ వార్త తెలిపిరి. అంతవరకు కౌన్సిలరులు ప్రజల విశ్వాసమును గోల్పోకుండ యుండాలరిరి. వివిధ సంఘాల ఐకమత్యమునకు కృషిచేయ కోరిరి.

అసెంబ్లీ డిప్టీస్పీకరు శ్రీమతి అమ్మన్న రాజాగారికి గూడ మునిసిపలు సంఘం వారు సన్మానపత్ర మొసంగిరి.

హైకోర్టు ఉద్యోగులకు సబ్‌మేజిస్ట్రేట్ పదవి

చెన్నపట్నం, మే 8: న్యాయకార్యశాఖల విభజన జరిగిన దక్షిణార్కాడు, కడప, కర్నూలు, రామ్నాడు, విశాఖ జిల్లాలలో సబ్ మేజిస్ట్రేటులుగా నియమింపబడుటకు యీ క్రింది హైకోర్టు ఉద్యోగులు ఎంచబడినట్లు తెలియుచున్నది. శ్రీ ఎస్. సదాశివ పార్టుహోల్డ్ రైటర్, శ్రీ ఏ. వి. ధరశోటి హెడ్ సహాస్తా క్రిమినల్ సెక్షన్ శ్రీ టి. శ్రీనివాస్ అసిస్టెంటులు ఆఫైనీఫీసు శ్రీయుతులు కే. ఏకాంబరం, గ్రంథి వెంకటరామయ్య, పచ్చవాళ్ళ చెట్టి ట్రాన్స్‌లేటర్లు శ్రీ పీటర్ మానిలామణి (స్మాల్ కాజు కోర్టు) గార్లు

వైవారు తర్ఫీదుబడయుటకు సిద్ధముగా నుండవలసినట్లు సూచింపబడెను.

సబ్ మేజిస్ట్రేటులు మొత్తమీద 70 మంది నియమింపబడవలసి యున్నదని, అందులో 50 మందిని ప్రమోషన్ కమిషన్ ఎంచగలదని తతిమ్మ 20 మంది ఉద్యోగాల నుండి హైకోర్టువారు బదలీ చేయుదురని తెలుస్తున్నది. బి. ఎల్. సమానపట్టములు గల కొందరు వ్యక్తుల అర్హత విషయమై నిబంధనలు స్పష్టముగా లేని వారి విషయంలో నిబంధన సడలించవలెనని హైకోర్టువారు ప్రభుత్వమును కోరియున్నారు. నియామకముల పట్టిక కొద్దిరోజులలో ప్రకటితము కాగలదని తెలుస్తున్నది.

శ్రీ సదాశివంగారికి సత్కారము

సబ్ మేజిస్ట్రేటుగా వెళ్లుచున్న శ్రీ యస్. సదాశివంగారికి మదరాసు హైకోర్టు పార్టుహోల్డ్ రైటర్లు యీవాళ అల్పాహారవిందు నొసగి సత్కరించిరి.

కార్మికులకు జయప్రకాశ్ ఉద్బోధ

హైదరాబాద్, మే 7: సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నిన్న సాయంకాలం, కర్బలామైదాన్‌లో జరిగిన కార్మికులసభలో ప్రసంగిస్తూ, హైదరాబాద్‌లోని కార్మికులు దేశంలోని యితర ప్రాంతాలలో గల కార్మికులతో గలసి యిటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన కార్మిక వ్యతిరేక బిల్లులను ప్రతిఘటించటానికి తీవ్రంగా కృషి చెయ్యవలసి యున్నదని ఉద్బోధించారు. ఈ బిల్లులు విషయంలో తీసుకోదగు చర్యలను గురించి హింద్ మజ్దూర్ సభ త్వరలో జనరల్ కౌన్సిలు ఎదుట ఒక కార్యక్రమం పెట్టబోవుచున్నది. కార్యక్రమం అహింసాయుత పద్ధతులమీదనే ఉంటుంది, అని జయప్రకాశ్ అన్నారు.

అనంతరం ఆర్. ఎస్. రూయికర్ గారు ప్రసంగిస్తూ, దేశంలో స్వతంత్ర ట్రేడ్ యూనియన్ ఉద్యమం పెరగనీయకుండా అణచివేయవలెనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యీ బిల్లులను ప్రవేశపెట్టిందనీ, వీటిని కార్మికులు తమ సర్వశక్తులతోటి ప్రతిఘటించాలనీ ఉద్బోధించారు. తర్వాత అశోక మెహతా, శివనాథ్ బెనర్జీ, ప్రసంగించారు.

కమ్యూనిస్టుకు ఏడాది కఠిన శిక్ష

ఏలూరు, మే 6: ప్రభుత్వంచే అక్రమ సంఘముగా ప్రకటింపబడిన కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా ఉండి, కమ్యూనిస్టులకు సహాయం చేస్తున్నాడనే నేరంక్రింద అరెస్టు గావింపబడిన చింతలపూడి వాస్తవ్యుడు కంచెవ కాశీవిశ్వనాథమునకు ఒక సంవత్సరం కఠినశిక్షవిధిస్తూ ఏలూరు సబ్ డివిజనల మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పారు. నిందితుడు తన తరఫున ఎవరినీ వాదించనివ్వలేదు. స్వ. వి.

పోలీసును కొట్టి పారిపోజూచిన వానికి 6 నెలల శిక్ష

గత సెప్టెంబరు 7 వ తేదీని, చింతలపూడి పోలీసువారు బొంతు సోమయ్యను ఒక చోరీకేసులో మల్లాయిగూడెంలో అరెస్టుచేసి చింతలపూడి తీసికొనిపోతూండగా, ప్రక్కనున్న ఒకవ్యక్తి చేతిలో కర్ర ఆమాంతంగా లాక్కొని, పోలీసు కానిస్టేబిలును కొట్టి పారిపోవ ప్రయత్నించాడనే నేరం క్రింద సోమయ్యకు ఏలూరు సబ్‌డివిజనలు మేజిస్ట్రేటుగారు మొన్న 6 నెలలు కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. స్వ. వి.

ప. గో. జిల్లాలో అదనపు పోలీసు అధికార్ల నియామకం

ప. గో. జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రధానస్థానంగా ఒక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటునూ, ఏలూరు, తణుకులలో ఇద్దరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లనూ అదనంగా నియమిస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు పంపారు.

లైసెన్సులేకుండా బియ్యం అమ్మినందులకు శిక్ష

లైసెన్సులేకుండా 19 మణుగుల 40 సేర్ల బియ్యం నిల్వచేసి, సేరు 1 కి రు 0-7-0 చొ॥ అమ్మజూపిన నేరం చేసినందులకు పెదపాడు వాస్తవ్యుడు జంగం కోటిలింగమునకు రు 500/- జుల్మానా విధిస్తూ ఏలూరు సబ్‌డివిజనలు మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పారు. స్వ. వి.

తపాలాఫీసులకు ఆదివారం సెలవు

ఎక్స్‌ప్రెస్ ఉత్తరాల బట్వాడాకు కొద్దివంది హాజరు

చెన్నపట్నం, మే 8: తపాలాశాఖ చరిత్రలో ప్రథమపర్యాయముగా నిన్న ఆదివారము తపాలాసిబ్బందికి సెలవుగాష్ట్రి మంతటా ఒసగబడెను. నగరములో అన్ని తపాలాఫీసులు మూయబడినవి. అయితే ఎక్స్‌ప్రెస్ ఉత్తరాలు బట్వాడా చేయుటకు సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసులోను మరి 7 తపాలాఫీసులలోను కొద్దిమంది పని చేసిరి. ఈవిధముగా ఆదివారం పనిచేసిన వారు వారంలో ఏదో ఒకరోజు శలవు గైకొనవచ్చు. నగరము చేరిన ఎక్స్‌ప్రెస్ ఉత్తరాలు అవసరముబట్టి ఉ 9 నుండి 11 మధ్య సా 8 నుండి 4 మధ్య బట్వాడా చేయబడెను. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు మీనంబాక్కం విమానాశ్రయంలో పోస్టు చేయబడిన ఉత్తరాలు మూడు మారులు బట్వాడా అయినది.

వయోజన విద్య స్థిరప్రచార సంఘం

రాష్ట్రంలో వయోజన విద్యాప్రచార వారు జరిపిన ద. ఇ. వయోజన విద్యా కేంద్ర సంఘ సభ అధ్యక్షులు మంత్రి మాధవమీనన్‌గారింట ఆదివారం సాయంకాలం జరిగినపుడు మంత్రి రోమ్ విక్టోరియా గారు, మదరాసులో యీ ప్రచార సర్వదా చేయుటకు స్థిర సంఘము నియమించాలని సూచింపగ అంగీకరించబడెను. కార్యదర్శి టి. జె. ఆర్. గోపాలుగారు దాఖలుచేసిన జమా ఖర్చుల పట్టిక అంగీకరించబడెను.

ఈప్రచారవారము జరుపుటకు ముందుగ రూ 7339 వసూలయ్యెను. ఖర్చు 13014. కాని వారంలో వివిధచోట్ల వయోజన విద్యానిధికి గాను రూ 36177 వసూలయ్యెను. అందు 5000 కేంద్రసంఘమునకుంచి, మిగిలినది నిధినమూలు చేసిన జిల్లాలకు చెరి రూ 500 చొ॥ పంచుటకు తీర్మానించబడెను.

సంగ్రహ వార్తలు

నగరి

కంచి గురవరాజుకండ్రిగ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము ఈ నెల 4 న తిరుత్తని రేంజి సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఎ. ఎమ్. సుబ్రహ్మణ్యం పిళ్లెగారి అధ్యక్షతన జరిగింది. వారు ఉపన్యసిస్తూ బేసిక్ విద్యా విధానం గూర్చి, ఉపాధ్యాయుల బాధ్యతలను గూర్చి తెలిపారు. తర్వాత బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడెను ప్రధానోపాధ్యాయుని అభివందనములతో సభ ముగిసెను.

హూళ్లో స్పేట

ఇచ్చటి దేవాంగపేట యందలి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలయొక్క వార్షికోత్సవము నిన్నటిరోజున స్థానికచక్కెర ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ గారపు బన్నీధర్ మురార్కర్ గారి అధ్యక్షతక్రింద జరుపబడినది. ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికను చదివిరి. శ్రీ యం. తిరుమలాచారిగారు, "ప్రాథమిక విద్య"ను గురించి ఉపన్యసించిరి. శ్రీ కృష్ణతులాభార నాటకమునుండి కొన్నిరంగములు ప్రదర్శింపబడెను. మునిసిపల్ చైర్మన్ యస్. వి. జగ్గారావుగారు బహుమతులను పంచిరి.

కర్నూలుజిల్లాలో మద్యనిషేధమంత్రి పర్యటన

ధోన్ పంచాయతీవారి సన్మాన పత్రం

మద్యనిషేధమంత్రి నీలం సంజీవరెడ్డి గారు కర్నూలు జిల్లాలో రెండు రోజులు పర్యటనకు గుత్తి స్టేషనులో నిన్న ఉదయం దిగివచ్చుచు కర్నూలు జిల్లా ఉద్యోగులు, అనంతపురం జిల్లా నాయకులు అనేకులు స్టేషనుదగ్గర ఆయనకు గొప్పస్వాగతమిచ్చిరి. కర్నూలు జిల్లా కలెక్టరు పి. వి. చలపతి మొదలియారు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు టి. ఆర్. వెంకట్రామన్ హైకోర్టు డివిజనల్ ఇంజనీయరు బి. నారాయణమూర్తి, కట్టూరు సుబ్బారావు, జి. వెంకటరెడ్డి, అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులగు జే. సి. నాగిరెడ్డిగార్లు తదితరులు మంత్రిగారికి పుష్పమాలలు వేసిరి.

కర్నూలుకు వెళ్లు మార్గములో డోను పట్టణము పంచాయితి బోర్డువారు మంత్రిగారికి స్వాగతమిచ్చుచు తమ పట్టణమునకు కావలసిన నీటి స్కీమును మంజూరు చేయవలెననియు, తమ గ్రామములోనున్న ఫారెస్టు పంచాయితిని ప్రభుత్వము తమ స్వాధీనములోకి తీసుకొన వలెననియు, తమ పట్టణములోనున్న ఆస్పత్రికి లేడీ డాక్టరును నియమించవలసినదని కోరిరి.

మంత్రిగారు సహానుభూతి చిచ్చుచు ప్రతి పట్టణము నీటి స్కీములను మంజూరు చేయవలసినదని కోరుచున్నందున ప్రభుత్వము యే పట్టణమునకు ప్రథమ అవసరమో దానినే మంజూరు చేయుచున్నదనియు, మీ కోరిక కూడ త్వరలో యీడేరగలదనిరి.

లేడీ డాక్టరు విషయమై సమాధానమిచ్చుచు అనేక గ్రామాలలో యెలాటి వైద్యసహాయములేకుండా ఉండగా ప్రత్యేకముగా లేడీ డాక్టరు స్త్రీలకొరకు కావలెనని కోరడం సబబుకాదనిరి.

అటు తరువాత డోనులోక సేవకసంఘమువారు మంత్రిగారి అనుమతిలేకయే బహిరంగ సభ యేర్పాటుచేసి మంత్రిగారిని ఉపన్యసించవలసినదని కోరినందులకు, అప్పటికి వెళ్లి, యింతసేపు ముందుకూడ ప్రధాన మంత్రి వచ్చినపుడు యెవ్వరి అనుమతిలేక బహిరంగ సభ యేర్పాటుచేసినవారు మాట్లాడలేదని వారిని దూషించిన సమాచారము తెలియవచ్చెననియు, అదే విధముగా ఈసారి చేసినను మూడవపారి యిటువంటి తప్పుచేయకుండుట మంచిదనిరి.

మద్యనిషేధము సక్రమముగా జరుగుటకే దొంగసారాయి తయారుచేయు గ్రామములలో ఆ గ్రామ పెత్తందార్లను, శిక్షించుటతో, లేక గ్రామముపై పన్నుపెట్టి జుల్మానాలు వేయుటతో ప్రభుత్వము పూనుకొనవలెనని కోరినందులకు మంత్రిగారు సమాధానమిచ్చుచు, ప్రభుత్వము వీటి నన్నిటిని చేయగలిగియున్నను ప్రజలే ముందుకు వచ్చి ప్రభుత్వ వ్యతిరేక పనులు చేయువారిని పోలీసులకు ఒప్పగించిన మంచిదని చెప్పుచు, ప్రభుత్వమే అన్నీ చేయవలెనని చెప్పటకు బదులు తామే ప్రభుత్వముతో సహకరించుటకు ముందుకు రావలెననిరి.

సభలుసమావేశములు

గుంటూరు జిల్లా కాంగ్రెస్ యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఈ నెల 11 న సాయంత్రం 4 గంటలకు తెనాలిలో జరుగనుకుదని జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు ప్రకటించారు.

Tushar
విటమినులు కలిగిన
వనస్పతి
అభివృద్ధిపరిచిన
వంటసాధనము

TUNGABHADRA INDUSTRIES LTD.
KURNOOL (MADRAS)

- రుచిగా నుండును
- ఎక్కువగా పుష్టి నిచ్చును.
- చాలమందికి స్నేహకలిగించును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

తమిళనాడు, ఆంధ్రదేశము, మద్రాసు: మెసర్సు టి. చన్న అండ్ కో, ఐలీలి మాన్షన్సు, 35, మౌంట్‌రోడ్డు, మదరాసు.
మైసూరు స్టేటు: మెసర్సు నెట్టరుల్లు నారాయణస్వామి అండ్ కో, 200, బుల్డాచేటు, బెంగుళూరు సిటి.
హైదరాబాద్ స్టేట్: మెసర్సు కాసర్‌మల్ అండ్ కో, 8568/1 & 2, జేబ్లుస్ట్రీట్, సికింద్రాబాద్.